JEEVANORMIKALU.



KODANDA RAMASWAMY

జీవనోర్మికలు.



నరసాపురము టైలరు హైస్కూలు హెడ్మాష్టరు

దిగుమర్తి కోదండరామస్వామి బి. ఎ. ఎల్. టి. గారిచే

రచియింపఁ బడెను.



మొదటి కూర్పు

సీతారామా ముద్రాక్షరశాలయందు ముద్రితము.

నరసాపురము.

1930.

[వెల 0—10—0.

విజ్ఞప్తి.

గత సంవత్సరము నా యనుంగు దుహిత యూర్మిళవ్యాధిగ్రస్తురాలయ్యె. తదవసరంబున లాంగ్ ఫెలో (Long Fellow) యను నాంగ్ల కవీశ్వరుని పద్యాత్మక గ్రంథముల గల చిత్రకల్పనములఁ జాలవఱకా బాలిక యుబుసుపోకకై తెనుఁగునఁ జెప్పుచుండెడివాఁడను. అవి యామె యుత్సాహోన్మేషములఁ గలిగింపు డాపె క్రమక్రమముగా నిరామయ యయ్యె. దానం జేసి యా కతలనెల్ల దేశకాలానుగుణ్యముగా నాంధ్రమున ననువాదించి "జీవనోర్మిక" లని పేరిడి యుంటి. ఏతద్రచనాపద్ధతుల నా మిత్రులు కొందఱు చూచి నన్ను ప్రోత్సహించి దీనిని వెలువడు నట్లొనర్చిరి.

బహువిధ కార్యవ్యగ్రత్వములయ్యు నతి శ్రద్ధతో నా గ్రంథమును బరిశీలించి యుపోద్ఘాతాభిప్రాయము లొసంగి "ఆంగ్లేయసారస్వతోద్యానమునుండి కొన్ని చిత్రకథాపుష్పముల నేర్చి మాతృవాఙ్మయదేవి కంఠమును గొన్ని హారములతో నలంకరింతురుగాక" యని నన్ను త్సాహ ప్రోత్సాహించిన బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహము పంతులు గారికిన్ని, మ॥రా॥శ్రీ రాయసం వేంకటశివుఁడు పంతులు గారికిన్ని కృతజ్ఞతాపూర్వక వందనము లాచరించుచున్నాను. నా మిత్రులును, శిష్యులును సకలకళా విశారదులును నగు శిష్టా వేంకటసు

బ్రయ్యగారు మద్గ్రంథమును బరిశోధించి ముద్రణమునకు జాలగాఁ దోడ్పడినందులకు వారికి నేను కృతజ్ఞుఁడను.

గ్రంథరచన కిదియే నాకుఁ బ్రథమప్రయత్నంబగుటచే నిందు దోషము లుండకపోవు. అట్టి వానిని గుణజ్ఞులు నాకుఁ దెలియఁజేసిన వారియెడలఁ గృతజ్ఞుఁడనై వలయు సవరణలఁ బునర్ముద్రణమున సవరించుకొందునని విన్నవించుచున్నాఁడను.

నరసాపురం, 16—1—30

బుధజన విధేయుఁడు
గ్రంథకర్త.



ఉపోద్ఘాతము.



ప్రపంచమున నెల్లవారును తమ సంతానమునకు జాతకరణనామకరణోత్సవములు చేసికొనుట యాచారమైయున్నదికదా! అట్లే గ్రంథకర్తలు తమ గ్రంథసంతానమునకుఁ గూడ మీఁదఁ జెప్పఁబడిన సంస్కారములు తాము స్వయముగాఁ జేయుటయో తమ మిత్రులచేతఁ జేయించుటయో సాంప్రదాయసిద్ధమై యున్నది.

నరసాపురములోని టెయిలరు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, నామిత్రులు నగు మ॥రా॥శ్రీ దిగుమర్తి కోదండరామస్వామిగారు తమ గ్రంథపుత్రికకు నవనోర్మిక లని తామే నామకరణముఁ జేసికొని యుపోద్ఘాతపూర్వకముగ జాతకర్మము గావించుమని వృద్ధుఁడు వైదికబ్రాహ్మణుఁడు మిత్రుఁడు నయిన నన్ను నియోగించిరి. అందుచేత నీశుభకర్మము నేను సంతోషపూర్వకముగఁ జేయఁగడఁగితి.

నవనోర్మికలలోఁ గొన్ని యూరోపీయభాషలోని కథల ననుసరించి వ్రాయఁబడినవని చదివినవారికి స్పష్టముగాఁ దోఁచును. ఈవఱకు మన పురాణములను, మహాప్రబంధములను, గావ్యములను ననుసరించి మనదేశమందలి గ్రంథకర్తలు వచనకావ్యముల ననేకములు రచించుచున్నారు. ఈకథ లాయా మహాకవుల కావ్యముల ననుసరించి వ్రాయఁబడినవగుటచేఁ బాఠకమహాశయులకు నపూర్వకమైన యానందము గలి

గించుననుటకు సందియములేదు. అక్కడక్కడ వ్యాకరణవి రుద్ధము లయినప్రయోగములు కొన్ని కానఁబడుచున్నను మొత్తముమీఁద శైలి మృదువై మనోహరమైన ప్రవాహము గలిగియున్నది. కథాచమత్కృతియుఁ బ్రశంసనీయము.

కథలన్నిటిలోను బిసినారి, శివపురపుజమీందారుఁడు సమాజానిలోని వర్ణనలు నాఁకెంతయు హృదయంగమములుగా నున్నవి. ఇంత మనోహరముగా మాతృభాషలో వచనరచనచేయు సామర్థ్యముగల కోదండరామస్వామిగారు సారస్వతాభివృద్ధికొఱ కిదివఱకే కొన్ని గ్రంథముల రచియించి యేల మాతృభాషా సేవ చేయుచుండిరో నే నూహింపఁ జాలకున్నాను. ఇకముందైనను దీరికయున్నప్పుడు కోదండరామస్వామిగారాంగ్లేయసారస్వతోద్యానమునుండి కొన్ని చిత్రకథాపుష్పముల సేర్చి మాతృవాఙ్మయదేవికంఠమును గొన్నిహారములతో నలంకరింతురుగాక!

విద్యాశాఖాధికారులు విశ్వవిద్యాలయప్రవర్తకులు నీ వనోర్మికలకుఁ దగిన ప్రోత్సాహ మొసంగి యాదరింతురుగాక!

రాజమహేంద్రవరము, 27—12—1929.

ఇట్లు,
చిలకమర్తి లక్ష్మీనరసింహము.

OPINION.



ఈ పుస్తకములోని కథలు చదివితిని. చక్కని కథాచమత్కృతికిఁ దీసిపోని భాషాసౌష్ఠవమున నొప్పెడి యీకథలు బాలురకెంతయు హృద్యమముగనుండును. ఈ కథలలోఁ జాల వానియందలి నాయికానాయకులు, వర్ణింపఁబడినపదార్థజాలము ను భరతఖండమునకే సంబంధించి యుండుటచేతను, వర్ణనలు అతిశయోక్తులతో నిండియుండక స్వభావానుగుణ్యముగను నీతిపరిపోషణమున కనుకూలముగను నుండుటచేతను, కథలు మనోహరముగ నున్నవి. ఆంధ్రదేశమున నీపుస్తకమునకు మంచి ప్రాచుర్యము గలుగవలయునని కోరుచున్నాను.

R. Venkata Sivudu
(Retired Principal)
Brodiepet,
GUNTUR.
18—11—1929.

విషయసూచిక.

జీవనోర్మికలు.

ప్రథమోర్మిక — మోహము.

"......మోహవికృతుల్ భావింపగాఁ సత్ప్రియముల్"

అది గ్రీష్మఋతువు. అందును నాడలు ముదిరి యుదయముననే యీచెవిగాడ్పు చెవికిఁ గొట్టు నదు వేసవి. భద్రిరాజుగారు తన పూరింటి ప్రక్క మావిగున్న క్రింద వేయబడియున్న వేదికపైఁ గూరుచుండిరి. సూర్యోదయమునకుఁ బూర్వమే లేచి తన యింటినంటియున్న తోటలోఁ కాల్యకృత్యములు తీర్చినవెనుక కరీసవ్యాయామసంజనితశ్రమంబునుండి విశ్రాంతి నొందుచుండిరి. తోట ప్రక్కనే ప్రవహించుచున్న గోదావరీనదీ తరంగములనుండి మెల్లమెల్లన వీచు పిల్లవాయువులు చల్లగా ప్రసరించుచు నుండెను. ఎదుర గోదావరి కావలి తీరమున గోటిలింగేశ్వరస్వామ్యాలయము, నార్యాపురములోని మేడలు, మిద్దెలు, తీక్ష్ణసూర్యాతపమున వెండిపోతఁ బోసినట్లుండి తొల్లింటి తన సంపద పూడ్చిన సమాధివలె రాజగారికిఁ గాన్పించుచుండెను. అట్టి ప్రశాంతసమయంబున

మన భద్రిరాజుగారు తన తొంటి యౌవనౌన్నత్యమును, ప్రస్తుత
దారిద్ర్యమును జ్ఞప్తికిఁ దెచ్చుకొనకుండ లేకపోయెను. పూర్వ
ముకప్పుడీయన సంపన్నుఁడే కాని రాజమహేంద్రవరమున
గొప్పయింటి వాల్గంటినిఁ గామించి యామె ప్రేమను సంపాదిం
పఁ దగని పరువులెత్తి, సంతర్పణలకింద సమారాధనలకింద
తన విత్తమునంతను తత్ప్రాణంబున వెచ్చఁ బెట్టెను. కాని కా
సు వీసంబైనఁ గార్యసాఫల్యంబు కాలేదు. అకన్న యాతనిఁ
గన్నతల్లియైనఁ జూడక మక్కువగల వేఱొక్క మనోహరునిఁ
బరిణయమయ్యెను.

పాపము! భద్రిరాజు గారాశాభంగము నొందుటయే
గాక మేడలు, మిద్దెలు, తోటలు, దొడ్లును గోలుపోవలసిన
వాఁడయ్యెను. వానికిక మిగిలియున్న యాస్తియంతయు
గోవు పాదాలక్షేత్రమందు తాను కాపురమున్న పూరిల్లు,
దానినంటి నానావిధ ఫలవృక్షములతో నిండియున్న రెండెక
రముల తోటయుమాత్రమే. తొల్లి వాని యింటి సింహద్వార
మున కెత్తబడిన యిత్తడి, కంచుతోఁ జేయబడిన బరువైన తలు
పులను సిరిగల దినములలో ననాయాసంబుగాఁ దెఱచిన స్నేహ
బృందమున కిప్పుడా పూరింటి యుతకతలుపు దెఱచుట కెంత
యో బరువుగాఁ దోఁచెనుఁ గాబోలు. కానిచో వారెవ్వరిప్పు
డందేల కాన్పింపకుందురు? ఔరా! జ్ఞానభూయిష్ఠులయ్యు
మానవులెంత కృతఘ్నులు. శునకాశ్వశ్యేనంబులపాటి జీవి

తమైనను వారిది కాకపోయెనే! ఎందరు వినాశిన నవస్థాభేద
ములను పాటింపక యెందుమార్గమును వీడని కపోతమువలెఁ జా
రుషముగల డేగ యొక్కటి మాత్రము మాయనను వీడక సహ
పంక్తి సహవాసము నిచ్చుచున్నది. పూర్వపు దినములలో వేఁ
టకుఁ బోయి పక్షుల నసంఖ్యముగాఁ బట్టి తెచ్చి యాడేగ తన
యజమానునకు సంతోషమును గలుగఁ జేయుచుండెను. పౌరు
షంబునకే కాక సౌందర్యమందు నాయుద్యాధిక్కుల కాడేగ పే
రుమోసినది. భద్రిరాజుగారితోఁ బాటు శ్యేనముకూడ వేదిక
నలంకరించి సారభ్యాధరిణిమగు చల్లని గాలి నాఘ్రాణించుచు
వేఁటయందలి తన పరాక్రమ చేష్టల గుఱించి స్వప్నములఁ
గాంచుచుండెను. మెలకువవచ్చి నప్పుడెల్ల యజమానునివంక
చూచి వేఁటకుఁ బోవుదమా! రాజా! యను వాక్యమును సూ
చించు హెచ్చరికఁ జూపుఁ బఱపు చుండెడిది. కాని యానాఁడు
భద్రిరాజు వేఁట మాటయే తలపెట్టుట లేదు. అతని తలపు
లన్నియుఁ దన యాస నిరాశ జేసిన స్థానపుష్పవాటికకే మరలెను.
ఆమె మనోహరాకారము తత్ప్రథమాగత సమయమున సాక్షా
త్కరించి నప్పటికిని సంభావించుచుండెను. నిజముగా నట్టి
సౌందర్యాతిశయము కనిగిరా? లేదు. అట్టి సౌందర్యమే లేత
రూపమును దాల్చినదాయను నట్లొక చిన్ని బాలుఁడు తన క
న్నెదుట నిలచి రగవంక తదేక దీక్షతోఁ జూచుచు "ఆహా!
ముగ్ధల మాట గట్టినట్టు యీడేగ యే మిధుయందునో కదా!

దీనితోఁ గొంతసేపు నన్నాడుకొన నిచ్చిన బాగుండును." అని పలుకుచుండెను. ఆమృదుమధుర వాక్యములు తన ప్రాణప్రియ కంఠస్వరమును పోలియుండుటచేఁ బులకిత శరీరుఁడై ముద్దులొలుకు నాబాలుని దగ్గరకుఁ దీసి ముఖపద్మమున ముసిరిన యలక తుమ్మెదలఁ బైకిఁ ద్రోలుచుఁ దన సందియము వాయ "నిన్నుఁగని జన్మంబు సార్థకము చేసికొనిన భాగ్యశాలిని యెవర" ని ప్రశ్నించెను. "మా యమ్మ జ్ఞానమణి. అల్లదే మీ తోఁటనంటియున్న మా మేడమీఁది. ఈ యందమైన నీగ తోఁ గొంతసేపు నన్నాడుకొన నిచ్చెదరా!" యని యడుగుచు నింకను తన తొక్కుమాటలచే వాని కెక్కుడు మోదంబును గలిగించుచుండెను. ఒడ్డు విఱిగి కూలినపు డలల చప్పుడులును మనుష్యుల కంఠధ్వనులును విన్పించుచున్నను పొగమంచుచేఁ గన్నుఁ గానని నావికులు ప్రవాహవేగమునఁ బడి కొట్టుకొని పోవుచు, స్థలనిర్దేశము చేయలేనట్లు భద్రిరాజుగా రా సమయంబున క్షణమాత్రము తన హృదయేశ్వరీ సాన్నిధ్యమును మనోదర్పణంబునఁ బ్రతిఫలింపఁజేసి యీ బాలుని ముద్దుపల్కుల వినుచున్నను, స్వప్నావస్థ యందున్నట్టే యుండెను. క్రమక్రమముగా బాలుఁడు భద్రిరాజుగారి కూటమున మూఁడవ వ్యక్తియయ్యెను.

పాపము! చిన్నతనమునందే భర్తృవియోగమునొందిన జ్ఞానమణి గ్రీష్మాతపతప్త చిత్తయై పత్తనమువీడి కోవూరునం

దుఁ దన తోటనున్న చల్లని యింటిలో వేసవి గడుపుచుండెను.
సకల సంపదలచేఁ దులదూగుచున్న భవనమున నామె సం
తోషముగా దిరుగుచున్నప్పు డామె చావడిలోని విమలకాం
తులీను దీపకళికవలె వెలుగుచుండెడిది. దుస్సహ
మగు వైధవ్యవ్యథాభారమునఁ గృశించుచున్నను, "ఆత్మావై
పుత్రనామాసి" యనునట్లు తన భర్తయే తన ముద్దుకుమారు
ని రూపమున నవతరించెనని యెంచి పూర్ణముగాఁ దొంటి సంతో
సము నొందఁజాలకున్నను విచారసాగరమునుండి బయటఁబడి
కొంత సుఖశాంతి నొందియుండెను. ఆమె కొమరుఁడగు
గోపాలరాజు బాల్యావస్థ కనుగుణముగా మేడలపైఁ బరుగులిడు
చుఁ, బండ్లకై తోట యావరణపు గోడల నెక్కుచు, నందో
పాలకుల మారు పల్కుల వినుచుఁ జలమున గొసరికొసరి కూ
యు కోకిల కూజితములకు నలరి మఱింత హెచ్చు కంఠము
తో "కో, కో," యని కూయుచు, నింటనున్న పాల్పెరుగు,
మీఁగడల దొంగిలి తినుచు, గోపాలకృష్ణునివలెఁ దన శైశవ
క్రీడలచేఁ దల్లి కుల్లాసంబు గలిగించుచుండెడివాఁడు. అసమ
యానులందు భద్రిరాజుగారి కేతుజు చివాలునఁ బైకెగిరి పిట్ట
కేకలు వేయుచు నాకసమున సంచరించుచు, మరల వసుధ చే
రువకు నేటవాలుగా దిగుచు నక్కాక్కచుఁ జూపర కానంద
మొదవఁ బొల్చు చుండెడిది. బాలుఁ డది యంతయుఁ జూచి
"ఆహా! ఈ చక్కని పేగ నీ యదృష్టవంతుని సామ్మైయున్న

దొరకదా! నాకిట్టి డేగయుండిన బాగుండు" నని మనమునందు వ్విళ్లూరుచుండెడివాఁడు. దాని కనుగుణముగా నాదినమున డేగయొక్కయు యజమానుని యొక్కయు స్నేహలాభమాతని కలిగెను.

కాల మొక్కరీతిగా నెవ్వారికిని గడువఁబోదు. పాపము పువ్వులలోఁ బెట్టి పెంచుకొనుచున్న యా ముగ్ధ బాలునకు మహావ్యాధి సంభవించెను. ముఖము తెల్లబడి పాలబల్లివలె యాతఁడు కన్పడుచు నానాట కృశించుచుండెను. వెజ్జ లెందఱేతెంచి చూచినను రోగమును గుర్తింప లేకుండిరి. అతనిఁ దల్లి మనోవేదన మనుభవైకవేద్యమేగాని వ్రాయనలవికాదు. రేయింబవళ్లు రమణి రోగి మంచము దగ్గర కూర్చుండి "నాయనా! నీ సౌఖ్యమునకై నేనేమి సేయుదును! నీకేమి కావలయును? ఏమొసంగిన నీమనస్సునకు శాంతి కలుగును." అని యాత్రముతోఁ బలుమాఱు పలుకరించుచుండును. ఆమె ప్రార్థింపఁగాఁ బ్రార్థింపఁగా నా బాలుఁడు "అమ్మా! భద్రిరాజు గారి ముగు డేగను నాకిప్పింపుము" అనెను. ఆ పలుకులు చెవిఁ బడిన తోడనే యా తల్లి నిశ్చేష్టురాలయ్యెను. తన మాట శిరసావహించు వాఁడను గర్వముండినను, ఎంత ముద్దుకు మానసిని కొఱతైనను తనచేఁ దిరస్కృతుండైన భద్రిరాజు కడ కేమొగము పెట్టుకొని పోఁగలదు. తన గౌరవము గోల్పోయి యెట్లు యాచనా దైన్యమునకుఁ బాల్పడును! కాని

కులవర్ధనులగు కొడుకుల కైతల్లులెట్టియిక్కట్లకైనఁ బాల్పడుటకు వెనుదీయరు గదా! "నాయనా! అసాధ్యమెట్లైన నీకుం గొని తెచ్చెద. ఇది ముమ్మాటికి నిజము నమ్ము మని" వని వాగ్దాన మొనర్చిన పిదప నాతఁడు సుఖనిద్రఁ జెందెను.

తొలకరి యారంభమయ్యెను. వర్షము కురియుటచేఁ దాప ముపశమింప జను లానందమున నోలలాడుచుండిరి. పచ్చిక యెల్లెడలఁ బట్టి భూమి యంతటను పచ్చని తివాచి పరచిరా యనునట్లుండెను. దారిద్ర్యంబు తొలఁగి యైశ్వర్య మెత్తిన వానివలె బోడులైన చెట్లు చిగిర్చి కనుల పండువుగా నుండెను. ఒకనాటి యుదయమునం దిరువురు స్త్రీలొక తోటలోఁ గాలిదారి ననుసరించి పోవుచుండిరి. అందొక సుందరి మేలిముసుఁగు వైచుకొని యుండెను. ముఖము చూచి మనోగతులఁ గొన్నింటి దెలిసికొనవచ్చుఁగదా? ఆమె విచారాంబుధి మునిఁగియున్నదని ముఖమే సూచించుచుండెను. హృదయము నందలి శోకవహ్ని నేత్రములగుండా ప్రవహించుచున్నదా యనునట్లు కన్నులశ్రుపూరితములై యుండెను. రెండవ స్త్రీ వయస్సు గడచిన గొప్పయింటి దానివలెఁ గన్పట్టుచుండెను వారిరువురును పదభ్రష్టుఁడైన గలి చక్రవర్తివలెనున్న భద్రి రాజుగారి యిల్లు సమీపించిరి. వెంటనే యాతఁడు తన కృషి మాని నిర్వ్యాఘ్రుఁడై వారి వంక చూచుచుండెను. అందునా యౌవన స్త్రీ నాతఁడు గుర్తించిన [illegible] తన గా

ల్లింటి వైశ్వర్యము పునరుద్ధరింపఁబడి పల్లె సంతసించెను. వాని యందొక నూతనమైన మార్పు కాన్పించెను. నిజ కుటీరమిం ద్ర భవనమువలెను, తన వనము నందనవనము వలెను, గౌత మీనది పరమపావనియగు గంగానదివలెను మారిపోయెను. అ ప్పుడు జ్ఞానమణి తన సహజ గాంభీర్యముతో "రాజుగారూ! నారాక మీకు వింత గొల్పకమానదు. తమ యెడలఁ బూర్వ ము నేనొనర్చినయనాదరణమునకుఁ బరిహారముగా యీదినము మీయింటి విందునై వచ్చితి. తొల్లి మీ గుమ్మము త్రొ క్కి చూడని యీ యభిమానవతియిప్పుడు పిలువని పేరంట మునకై సిద్ధపడినదని నన్నుఁ జులకన సేయక యీ దినమున మీ యాతిథ్యమును నాకుఁ గొంచెము చవిచూపింప వేఁడుకొను చున్నాను." అని పలికెను. "వనితారత్నమా! నా యీ ప్రస్తుతావస్థకు నాగ్రహచారమే కాని నీ తిరస్కారమెంత మా త్రము కారణము కాఁజాలదు. నాలో నే లేశమాత్రము సద్గు ణముండిన నయ్యది నీ దయాప్రభావంబుచేతనే. గంగచే భూత లమువలె నీరాకచే మా కుటీరము పావనమైనది." అని పల్లె వారి నెక్కుడు సన్మానించి భోజనమునకుం దగు యేర్పాటు లొనరింప లోనికేగెను. భోజనమునకుం దగు పదార్థంబుల కందందు గూడులను, పెట్టెలను, భోషాణములను వెదకి వెదకి యెందు నేమియును గానక విసిగి వేసారి చిన్నముఖము చేసి కొని యతఁడు విచారించుచుండెను. నౌకరు "దేవర వేఁటకు

భోనికారణమున పిండియు పాలు మాత్రమేగాని మాంస మింట లే" దనిదీనముగాఁ బలికెను. వెనుకటి దినములు కావుగదా యి వి. తొల్లిఁటి విందులకువలె వెఁడిగిన్నెలు, బంగరుపూల నలక రించిన వెండి పళ్లెరములు, స్వాదుపదార్థములు లేకున్నమాని క్షత్రియోచితమైన మాంసాహారమైన నింట లేమగదా యని విచారించుచున్న భద్రిరాజు గారి పళ్ళ—నే కునికిపాట్లు పడు చుండిన వేగ తుళ్ళిపడి లేచి యజమానుని దీనాననము నొక్క క్షణమాత్రము విలోకించి "అక్క లల్లాప్పుచు "నేనుండ మీ కేమి కొఱంత. మీ యిచ్చవచ్చినట్లు నన్నుపయోగింపు" డను నట్లొక చూపుచూచి యొక కేక వైచెను.

అల్లదే! యా పూరింటి గదిలో పీటలు వేయబడియుం డె. ఆసనములకు ముందు నిడువెల్పు టరటాకు కుడిమెడ ముల యందు పాయసము, దోసెలు, పనసతొనలు, మామిడి పండ్లు, అనటిపండ్లు, వడ్డింపఁబడి యుండెను. నడుమ సుగంధ ద్రవ్య భరితమైన మాంసపు భోగిరము వుంచబడెను.

జ్ఞానమార్గ భోజనశాలను ప్రవేశించినంతనే యా కుటీ రము భర్మహర్మ్యముగను, నామె కూర్చున్న పీట హాటక సింహాసనముగను, పదార్థము లమృతోపమానములుగను మారి నట్లగుపడి భోజన సమయమున పక్షుల కూజితములు తూర్యా రవముల వలెను తోచి భద్రిరాజుగారి కపరిమితానందమును గలుగ జేసినవి.

భోజనానంతరము వారు తోటలోనికిఁ బోయి వేదికలపై నాసీనులై యుండిరి. జ్ఞానమణి "అయ్యా! వెనుకటి పరిస్థితులను తలఁచుకొనిన నిప్పటి నాయాచనవు మీ కాశ్చర్యము గలిగించినదని మీరు పైకిఁ గనుపరుపక దాచినను మీ ముఖ లక్షణములను బట్టి నే గ్రహింపక పోలేను. అనపత్యులరగు మీరు తన యనుంగు బిడ్డను రోగముచే మంచముఁ బట్టినప్పుడు తల్లి పడు నాందోళనమును మనస్తాపమును గ్రహింప శక్తులరుగారు. తల్లి సదా దైవమును ప్రార్థించుచు తన్ను వాని గోరంత కోరికలఁ గొండంతలుగా భావించి నెరవేర్ప యత్నించును. అక్కారణంబున స్త్రీలకుండు సహజమైన లజ్జను, నాకు పుట్టుకతోనుండిన యహంభావమును ద్రోసివైచి యర్థినైత మరియుండ జేరినాను. మీకు మిక్కిలి ప్రియమై పేరుమోసిన మీ ముసిలోలుకు గను నా తనయున కొసంగ నిచ్చగించిన వానికిఁ బ్రాణదాన మొసంగినవారలగుదురు. నన్ను నీట ముంచినను సరే! పాల ముంచినను సరే! మీదే భారము" అని దీనముగా వేడుకొనసాగెను.

ఆ వాక్యములు భద్రిరాజుగారి శిరీష కుసుమకోమల హృదయమును కలచివైచెను. కన్నులనుండి యశ్రుధారా నివహంబులు సంతతధారగా ప్రవహింప దొడంగెను. రమణీమణీ! నీ కోరిన కోర్కె నెరవేర్చుటకంటె నానందదాయకమగు కర్జము వేరొకటి గలదే! రెండు ఘడియల క్రితము

నీకోర్కె నెఱవేర్పఁగల స్థితిలోనే నుంటిని. కాని, యిప్పు
డది దుస్సాధ్యము. ఎన్నడు రానిదానవు నీవు నేఁడిటకు వచ్చు
ట, నాకు మిగుల ప్రీతికరమగు వస్తువును నీకు సమర్పించి గౌర
వింపఁ దలఁచి నా మును జేగను చంపి నీ కాహుతిగా నొసంగితి.
ఆహా! దైవన్యాయము దాట శక్యమే తే ము?” అని చెప్పి యా
తఁడు వాపోవ నారంభించెను. తనను నిర్లక్ష్యము చేసిన యొక
స్త్రీని గౌరవించి తృప్తిపరుప నాతఁడిట్టి త్యాగ మొనర్చినందుకు
కించుక సంతసించెనే కాని తన ముద్దుబిడ్డ మును చంపవలెనే
పోయెఁగదా” యని వగచి వగచి వాని శిరమునుగూడ విడ
చి కన్నీటి కాల్వలలోఁ గొట్టుకొనిపోవుచున్న మేనితోఁ గుటీర
మును వీడి తన కష్టంబున స్వగృహంబునకుఁ బోయెను.

జేగను దలి మోహముచే గొలిచిన కాళిక యొక్క
పై వాని కంటకించిన జాడ్యము ముదిరి పరాకుమాట లారంభ
మయ్యెను. “అమ్మా! జేగతో నాకొసంగునా” యని యా
తఁడు తల్లి నడుగుచుండెడి వాఁడు. అతఁడు కృశించి కృశించి
కొలఁది దినములకే తల్లిని విచారసాగరమున ముంచి దైవ
సాన్నిధ్యమునఁ జేరెను.

కలిమిలేములు కావడికుండలు. ప్రకృతి స్వభావమును
బట్టి కాలము గడచిన కొలఁదిని దుఃఖము తనంతనే క్రమక్రమ
ముగా నుపశమించును. కొన్ని దినములు గడచిన కొలంది
జ్ఞానమణి నిస్సహాయురాలైన తిలకించి సూరానను దార్ఢ్యఁ దలంచి

భద్రిరాజుగా గామెను తలచు దర్శింప నారంభించిరి. రాను
రాను వారి పురాతన ప్రేమ బీజ మొుడారుల మనోక్షేత్ర
ముల దిసదిశ ప్రవర్ధమానమై శాఖోపశాఖలై విస్తరిల్లెను.
ఒక శుభ ముహూర్తమున శశాంకుడు పురోహితుడుగా న
క్షత్రములు సభాసదులుగా పంచభూతంబులు సాక్షులుగా నా
యిరువురు గాంధర్వవిధిని వివాహమైరి. జ్ఞానమణి సమాగమం
బును కేడెగ కారణభూతమో, నేమే సాహసము వలన భద్రిరా
జుగారి కోర్కె సిద్ధించెనని యూ దిగయాదు విశ్వాసమున నొక
వెండి జేగను చేయించి యా దంపతులు పర్యంకతలంబునకు దల
గడ సమీపంబున దానిని స్థాపించి తమ కృతజ్ఞతను వెలి
బుచ్చిరి.

ద్వితీయోర్మిక — మృత్యుంజయత్వము.



చ. శతభిష గాఖ్యుడున్ [illegible] సమున యున్న కోవధీ
తతులకు నాఘంచె యున్న సుధారస [illegible] యున్న దారకా
పతివనరాజయుక్తప్రభ [illegible] శక్య [illegible]!
హానివిధకృత్య కావ్యనికిన్పైన జగంబున దాఁటవచ్చునే!
[భి...హారి

దండకారణ్య మధ్యమున గంభీరముగాఁ బ్రవహించు నఖండ గౌతమీ నదీతీరంబున నొక పర్ణశాల నిర్మించుకొని పునీతుండగు నొక మునిశ్రేష్ఠుండు కాపురముండెను. గౌతమీ తరంగిణీ దరవికస్వరనూత్న కమలకషాయగంధమును బూని యుషఃపవనాంకురంబులు పైకొనువేళ నీశ్వరస్తవములతో నిద్ర లేచి మునిబాలకులగు శిష్యులు నిచ్చలుగూడిరా నద్యోట స్నానమాడి సావిత్రి జపియించి దైవసంకల్పమున లభ్యమైన కందమూలఫలముల భుజించి వేదాంత జిజ్ఞాసయందో, పురాణ గోష్ఠియందో కాలము గడపు సూర్యాస్తమయ సమయంబున సాయంకృత్యము నాచరించి రాత్రి [illegible] వారి భజనమునందే [illegible] మునిపుంగవుండు కాలము గడుపు చుండెను.

ఒకనాటి మధ్యాహ్నకాలమున నుపనిషద్వాక్యముల మననము చేయుచున్న గాలికి పంచభూతాత్మకమైన శరీరమును ధరించి యుండనంత [illegible] మాత్రమను చూడఁజాల డని [illegible] పక్షులఁ [illegible] సారముతోఁ బరమాత్మను దర్శించ నభిలాషి జనించినవాఁడై యా మునిశ్రేష్ఠుఁడు నిమీలితనేత్రుఁడై [illegible] దృష్టితో భగవంతుని ధ్యానించుచుండెను.

సమాధినుండి లేచి కనుగోయి తెఱచినంతలో రాజాను బాహుండును, నీలనీరద గాత్రుండును, దీర్ఘదంష్ట్రా కరాళవదనుండును, [illegible] నేత్రయుగళుండును, విలోకనమాత్రభయంకరుండు నగు నొక పురుషుండు మునిపుంగవునకు గోచరుండయ్యెను. వెంటనే యాతని యమధర్మరాజుగా నెఱింగి, తన [illegible] యముని నైన ధిక్కరింపఁగల వాఁడైనను, బ్రహ్మనిష్ఠుఁడైనను పామరున్ని పోలె భయముపుట్టి దేహము [illegible] వాఁడు [illegible] చలించి దేహము [illegible] కంపితమయ్యెను.

అంత [illegible] "[illegible] మొసంగుటకుఁ గా [illegible]" యని వాని నడిగెను.

"విధివిధించిన గడువు గడచి పోవుచున్నది. మీరింకఁ బరలోకమునకు దయచేయవలెను. కాని మీ పుణ్యప్రవర్తనమునకు భగవంతుఁడు మెచ్చి యొకవరమిచ్చి యున్నాఁడు.

ఏమి కావలయునో కోరుకొమ్మ"ని యముఁడు సంతోషముతో
ననియె.

మునివరుఁడు సంతసించి "కల్పాంతమునకుకూడ ఈ చర్మచ
క్షువులతో శ్రీమన్నారాయణుని దర్శింప వేఁడుచున్నాను.
దయసేయు" గదే యని ప్రార్థించెను.

"మీ కోరిక యొసంగితి. [illegible] నాలింపుం" డని
యముఁడు నుడివెను.

ముని సంతుష్టమానసుఁడై "ధర్మరాజా! నీవు గదాధ
రుండవై యున్నంత సేపు వెనుకనుండి నీ [illegible] [illegible]
వర్తిల్లు [illegible] భయము [illegible]. కావు
న దండము నా చేతికిమ్ము. [illegible] నిర్భయముగా నిన్ను
[illegible]" ననెను.

యముఁడు "సరె" యని [illegible]
సకు [illegible] నవ్వు నవ్వి గదను వానికొసంగి వానిని వెంట [illegible]
పోయెను. [illegible] [illegible] మునను దేవతా [illegible]మునను,
[illegible] కాలములో నేఁ జక్రివర్తులు [illegible] [illegible]
[illegible] పరమేశ్వరుని [illegible] [illegible]
కారంబు [illegible]. యముఁడు "[illegible] [illegible]
హింసించు నేను పాపాత్ముండ"నని తలంచి పుణ్యాపురా[illegible]
మాత్రమే [illegible] సుసాధ్యంబగు నక్షత్రంబు [illegible] శంకించి
తానావల నిలచి యా పుణ్యమూర్తియగు మునిపుంగవునిలోని

కరిపుచు "సిరుల కాటపట్టగు నప్పట్టణంబు నందలి వినోదంబులఁ దిలకించి విష్ణు సందర్శించి వేగమ విచ్చేయుము. నేనిచ్చటనే నీకొఱకు వేచియుండెద" నని మునితోఁ బలికెను.

అంత నమ్మునియు వైకుంఠపుర ప్రాకారంబుల దాఁటి లోనఁ బ్రవేశించి యందలి సుందరోద్యానవనంబులఁ గలయఁ జూచి, మణిమయగోపురంబుల సోయగంబున కచ్చెరువడి, ముదిమియు, మృత్యుభయము లేక, కేశకలాపంబు నెరియక, లలాటంబున ఁదీర్చిన యూర్ధ్వపుండ్రములు మాయక సంతతానంద సముద్రనిమగ్నులగు పుణ్యులఁగాంచి సంతసించి నగర మధ్యంబున దేదీప్యమానముగ వెలుంగు సౌధంబు దాపల మందార వన మధ్యంబునఁ దమ్మలి సరోవర సమీపమున చంద్రకాంతోపలోత్పల పర్యంకమున లక్ష్మీదేవి సహితుఁడై చల్లని కటాక్ష వీక్షణముల నెదఁ జల్లుచున్న వైకుంఠేశుని దర్శించి కొంతవడి చేష్టలుడిగి యంత చేతులు మోడ్చి స్తోత్రంబుచేయ మొదలు పెట్టెను

పురబాహ్య ప్రదేశమున పేరు గాఁడా విప్రోత్తమునకై వేచి వేచి యెంతకును మగిడి రాకున్న విసిగి వేసారి గోడపై నుండి తొంగిచూచి "మునిపుంగవా! రమ్ము రమ్మని" బిగ్గరగాఁ బిలచి చేసన్న జేయుచుండెను. అప్పాటుంను సెల విచ్చనవ్వి "ఓయీ! ఆనంద నిలయమగు నిప్పట్టణంబును వీడి రాగలనా! రాను! రాను! దైవసాక్షిగా నేను రాను." అని పలి

తెను. అది వఱకే మృత్యుచిహ్నములు వీథులవెంటఁ గాం
చెను కనుపడ స్వార్థధాములైన పావన పురుషు లలజడిఁ జెంది
భగవంతుని మొఱల మొఱవెట్టఁ జనుచుండిరి. ఆ యమునం
యముల సంభాషణ మరింత వారిని కలవర పెట్టెను. ముని
నావలకు రక్షింప వేఱు మార్గము గానక యముఁడు శ్రీమన్నా
రాయణునుద్దేశించి కరకమలంబులు మొగిడ్చి "శ్రీలోకైకాధి
నాథా! న్యాయాన్యాయ పరిపాలనదక్షా! మానవులచే నా
యాజ్ఞలు ధిక్కరింపఁ బడుకాలము నేటికి సంప్రాప్తమైనది.
ఆమునిముచ్చు నీ సాక్షిగా నిప్పురమును వీడిరానని నన్నుఁ దృ
ణీకరించుచున్న వాఁడు. నాయందుఁ గరుణించి నీయాజ్ఞను
దయచేయ వేఁడెద" నని మొఱవెట్టెను.

శ్రీరంగేశుఁ డప్పు డప్పలుకు లాలకించి కలకలము
వారింపఁ దలఁచి "వైకుంఠపురవాసులారా! అలజడి నొందకుడు
ధర్మరాజా! నీవు విచారింపకుము. పుణ్యమూర్తియగు నీ
ముని వచనము లమోఘములు. నా సన్నిధిఁ జేర నాసందర్శన
లాభము నొందిన పురుషున కెన్నడైన మృత్యువున్నదే? శరీ
రము వీడి యీపురము చేరువారికే శాశ్వతానందము కరత
లామలకమగుచుండ సశరీరుఁడై నన్ను చేరిన యీపుణ్యమూ
ర్తికిఁ జావున్నదే? కాన నీవింక వీని యాస వదలుకొనుము"
అని గంభీరముగాఁ బలికెను.

అప్పలుకుల కర్కసూతుండు సిగ్గువడి వెనుకంజ వేసి

తన గదమాట జ్ఞప్తికిరా సంయమి నవలోకించి "మృత్యుంజ
యా! నాగద నాకిచ్చి వేయుము. నేఁ బోయెద. కృష్ణాభా
వమున వర్ధనునికీతి దాని యభావమున నా యాజ్ఞలు నెఱవే
రుట కడుంగడు కష్టము." అని వేఁడుకొనఁ జొచ్చెను. తనకుఁ
గల్గిన విజయముచే గర్వించి యమ్ముని "ఓయీ! చాలుచాలు!
ఈగద సాహాయ్యంబున నీవొనర్చిన దురంతములకు మేర
లేదు. దీని నొసంగి నా సోదరుల కపకారం బొనరింప నేనంత
వెఱ్ఱినే! పోపొమ్మ"ని వానిఁ దూలనాడెను.

న్యాయాన్యాయవిచారణ దక్షుఁడగు జగముల ఱేఁడా
ముని యహంభావ సంజనిత వాక్యము లాలకించి "మునిసత్త
మా! నీన్యాయవిచారంబుం బలుకు లీపాటి కట్టిపెట్టుము. తల
లేని మొండెమువలె, గదలేని యముఁడు నిష్ప్రయోజనము.
కాన గదనింకఁ గాలునకు నప్పగింపు" మని మునికిఁ బలికి య
ముని దెసఁగాంచి "ధర్మరాజా! నీ వెంత యవివేకివోయి!
సాధుల ప్రాణంబు లపహరించు నపుడు న్యాయముగా నెన్నడును
బోవలదు. ఈముని సత్తమునివంటి పుణ్యసత్తముల న్యాయ
ముగాఁ గొంపోవలసి వచ్చినచో నీవగోచరుండవై నీ యాయు
ధములనుగూడ వారి దృష్టిపథమునఁ బడనీయక తిరస్కరిణీ
విద్యచే వారలఁ జేరి జీవముల గ్రహించుచు మదాజ్ఞల నెర
వేర్చుచుండుము. ఇట్టి యనాలోచన కార్యముల నెన్నండును
చేయకు" మని బోధించెను. నాటంగోలె యముఁడు మనుజుల

అగోచరుఁడై జీవములఁ గొల్లఁబోవు చున్నాఁడు.

కాలవైపరీత్యంబుచే ఘనులు సైతము కొలఁదుల చేతు లంబడి యణఁగియుందురు కదా!

తృతీయోర్మిక—అధికారమదము.

—♦—

చ. కలితవిపత్తి దండపదఘట్టనసేయుచు మనుజాళికై వడిన్
ఖలుఁడు విధాతపిండితముగా నొనరించి నితాంతచింతయన్
బలితపుసారెపై నిలిపి పాయక డెందము ద్రిప్పుచున్నవా
డలమి కులాలురీతిఁ జెలియం గలవారమె యేమిసేయునో!

[భర్తృహరి]

డ్రాదా పిరువదియైదు వందలసంవత్సరముల క్రిందట సింహళద్వీపమును విజయుఁడనురాజు పాలించుచుండెను. ఆతని రాజధానియైన యనురాధపురము సకలైశ్వర్యములతోఁ దులఁదూగుచుండెను. అప్పట్టణము నందలి శివాలయమున మహాశివరాత్రి దినమున గొప్ప యుత్సవ మేటేటఁ జరుగుచుండును. ఆనాఁడు రాజు కిరీటధారియై పరివారముతో దేవతాదర్శనమునకు రాత్రిఁ బోవుచుండుట యాచారము. నియమప్రకారమొక శివరాత్రినాఁడు రాజుగారు దేవాలయమునకుఁ బోయిరి. గర్భాలయములో మహాన్యాసపూర్వకమైన యభిషేకములు సహస్రవర్తి పూజాదికములుఁ జరుగుచుండ రాజొక చోటఁ గూరుచుండి చెవియొగ్గి మంత్రముల వినుచుండెను. ధూపదీప నైవేద్యంబులు, మంత్రపుష్పములు వరుసగా నొకదాని వెనుక నొకటి జరుగుచుండెను. అట్టి తఱిఁ బఠించు యాస్తోత్రపాఠ

ములలో నొకటి మాటిమాటికిఁ జదువఁ బడుట విని దాని యర్థమేమని యక్కడి పండితులలో నొకనిని రాజు ప్రశ్నించెను. "జగచ్చక్రవర్తి తన యిచ్ఛానుసారంబుగా రాజును భిక్షుకునిగను, భిక్షువును జక్రవర్తిగను జేయఁగల సామర్థ్యమును గలిగియున్నాఁడ"ను వక్షమిచ్చుచుండె నీశ్లోకమని యా పండితుండు జవాబు చెప్పెను. అదివిని రాజు తోకఁ ద్రొక్కిన త్రాఁచువలె లేచి "ఇట్టి రాజద్రోహ వాక్యములు పల్కియు వీరు బ్రాహ్మణులరు గనుక బ్రతికి పోతిరి. ఇట్టి యసభ్య వాక్యములు మృతప్రాయమైన సంస్కృతభాషలోఁ బలుకఁ బడుటయు నయమే? వాడుకభాషలోనుండిన నెంతయు నుద్రేకమును పురిగొల్పునవియై యుండును. ఇప్పుడైనను నా గట్టి నమ్మకమును దెలిసికొనుఁడు. నన్ను పదభ్రష్టునిఁ జేయ నెవరికిని శక్యంబుగాదు. ఇది నమ్ముఁడు." అని కఠినముగాఁ బలికి గోడ నానుకొని కూర్చుండెను. స్వామి సేవకై యొనర్చు నృత్యగీతవాద్యంబులచే జోకొట్టఁ బడినవాఁడు వోలె నవతి కాలములోనే రాజు గాఢనిద్రా పరవశుఁ డయ్యెను. వారివారి విధాయక కృత్యము లొనర్చి భూసురు లిండ్ల కేగిరి.

రాజునకు మెలఁకువ వచ్చునప్పటికి రాత్రి కోడికూఁత వేళ దాఁటిపోయెను. గర్భాలయములోని మినుకు మినుకుమను నిత్యదీపపు కాంతి దప్ప నచ్చట వేరుకాంతియే లేదు. దేవళమంతయు నిరామనుష్యముగను, నిశ్శబ్దంబుగను నుండెను.

చీకటిలోఁ దడవికొనుచుఁ బోయి మోకాళ్లకును నెత్తికినిఁ దె
గులు దెబ్బలను లెక్కసేయక యాతఁడు సింహద్వార కవాట
మును లాగి చూచెను. కాని యాతని దురదృష్టముచే నది
యావల తాళము వేయఁబడియుండెను. తలుపు తెఱువుఁ డని
యాతఁడు కేకలు వైచి వైచి విసిగి యపరాధులను కఠినముగా
శిక్షించెదనని భయపెట్టెను. కాని యాతని బ్రతిమా
లుటలు భయపెట్టుటలు గూడ నిష్ప్రయోజనము లయ్యె.
వాని కేకలు దేవాలయము దస్థళము దాకి ప్రతిధ్వనించి న
ప్పుడా ధ్వను లచ్చటి ప్రమథగణములా రాజుయొక్క దీనా
వస్థను నవ్వుచున్నవా యనునట్లుండెను.

కొంతవడికి గుడి యావరణములోనున్న యింట నిద్రించు
చున్న పూజారివచ్చి యాధ్వని దొంగలసవ్వడియని యనుకొని
తలుపు తెరచుటకు ముందు "ఎవరు వారని" ప్రశ్నించెను.
"నేను నీరాజును భయములేదు. తలుపు తెఱువుము" అని
లోనుండి కేక వెట్టెను. బహుశః వాఁడొక త్రాగుబోతో
లేక పిచ్చివాఁడో యని ధైర్యముతో జానెడు పొడుగు చావితో
వాఁడు తలుపు తెరచెను. వెంటనే వాయువేగమున నొక
వస్త్రవిహీనమైన వ్యక్తి లోనుండి వచ్చి నిశ్శబ్దముగాఁ జీకటి
లో నైక్యమయ్యెను.

పాపమా రాజు విలువగల తన దుస్తులను కిరీటమును
బోగొట్టుకొని క్రోధము మూర్తీభవించి నటుల వీధులవెంట

పరుగులిడుచు దుమ్ముతోఁ గప్పబడిన శరీరముతోఁ గోటలోఁ బ్రవేశించి యచ్చటి కావలావారిని దోసికొనుచు నంతఃపురముఁ జేరెను. అచ్చట నొక యున్నతాసనమున వేషొక రాజు తన దుస్తులను, తన కిరీటమును, తన ముద్రికను, ధరించి తన యాకారమునే దాల్చి సుఖాసీనుఁడై యుండెను. అన్ని విధముల నాతనిఁ బోలియున్నను తనూన్నతన ప్రభు ముఖమునందలి తేజస్సునుబట్టి యాతఁ డొక దివ్యపురుషుఁడని తెలియక పోదు. ఈవిచిత్ర దృశ్యమును దిలకించి నంతలో నిర్విణ్ణుఁడై నోట మాటలేక కొంతవడి నూతన ప్రభ్వాకృతిని జూచుచు సింహాసన భ్రష్టుఁడగు విజయుఁడట్లే నిలచి యుండెను. ఆ నూతన పురుషుఁడు కన్నులఁ బ్రేమామృతము లొలుక విజయునిఁ జూచి "నీ వెవ్వరవు? నీ రాకకుఁ గారణమేమి? యని ప్రశ్నించెను. విజయుఁడు నిస్సత్తువ్యభావముతో వానిఁ జూచి "నేనీ కోట కధిపతిని దురాత్ముఁడు నా సింహాసనము నాక్రమించిన ద్రోహినుండి నా రాజ్యమును స్వాధీన పరచుకొనుటకై వచ్చితి" యనెను. ఆ సాహసవాక్యముల నాలించి యచ్చటి రాజసేవకులు కత్తులు దూసి దార్ఢ్యమునఁ జేయు నుంకించిరి. కాని వారిని గ్రొత్తరాజు వారించి మందహాసముతో "నీవు రాజవు గావుగాని తప్పక వాని విమోచకుఁడ వగుదువు. ఇంతటినుండి యా వేషమునకుఁ దగిన దుస్తుల ధరించి గుణముల నినుఁ బోలిన మరకటమును సహవాసిగాఁ గొని మా కు

త్యుల కనువర్తివై మాకు వినోద మొసంగుచుండుమని" సెల
విచ్చెను. విజయుఁ డింకను దార్ఢ్యమునకుఁ గడంగ నక్కడి
భటులు వానినిఁ గట్టిగ బంధించి కోట యావలి కీడ్చుకొని
పోయిరి. ఎచ్చట విన్నను కోటనిండ "మహారాజునకు జయ
మగుఁగాక" యను వందిమాగధుల స్తోత్రపాఠములు వినరా
విజయుని హృదయము వక్కలై యతండు నిస్పృహఁ
జెందెను. మరునాఁడు విజయుఁడు వేకువను నిద్రమేల్కాంచి
గత దిన చర్యయంతయు కలయని భావించి మనస్సును సమా
ధాన పెట్టుకొనఁ జూచెను. కాని ప్రక్కవీధి నటునిటు
దొర్లి గడ్డి నలిగిన చప్పుడును, ప్రక్కను చిరుగంటలుగల టోపి
యును, సమీపమున గుఱ్ఱపు సకిలింపులును, వింత దుస్తులును, పం
డ్లికిలించుచున్న కోతియుం దన యవస్థ జాగ్రదవస్థయేగాని
సుషుప్త్యవస్థ గాదని యాతనికిఁ దోపఁ జేసెను.

దినములు, వారములు, నెలలు శీఘ్రముగా జరిగి పోవు
చుండెను. అనురాధపురమునకు సుదినములు వచ్చెను. ధర్మ
ము నాల్గు పాదములతో నడచుచుండెను. దివ్యుఁడైన విజ
యుని పాలనమున నెలకు మూడు వానలు గురియుట, పంటలు
పసను వాసియు తగ్గక పండుట, జనులెల్లరు ధర్మవర్తనులై చ
రించుట మొదలుగాగల సుభిక్ష దినములు వచ్చుటచే నా రా
జ్యము సర్వసంపదలతోఁ దులదూగుచుండెను. ధర్ముఁడు
చేతినిండ పనిలేక తీరికగాఁ గాలము గడుపుచుండెను. ఇట్టి

సౌఖ్యాంబుధి మధ్యంబున మనపాత్రి విజయుఁ డొక్కఁడే దీనా
వస్థ యందుండెను. చేయునదిలేక తనకు దైవము విధించిన
విదూషక వేషమును ధరించి యెల్లరకు విధేయుఁడై మెలఁగు
చుండెను. నూతన పరిధు లీతని నెచ్చటనైన నొంటరిగాఁ
గలుసుకొని నప్పుడు కొంత హాస్యముగను కొంత నిజముగను
నతనిని "ఇంకను నీవే నా రాజవు" అని ప్రశ్నించుచుండెడి
వారు. చిరునగవుతో మౌనముగానుండినను ఆమాటలు
వెన్నరాసిన కత్తికోతవలె, నుంగరముల వ్రేళ్ళతో మొట్టినఁ
దేలు కొట్టినవలెను కఠినములుగానే యుండె. కాని చింత చచ్చి
నను పులుపు విరుగనట్లు విజయుఁడా ప్రశ్నకుఁ గినిసి
"నేను గాక రాజవు నీవా!" యని సగర్వముగా జవాబిచ్చు
చుండెను.

పాండ్యరాజ్యమునకుముఖ్యపట్టణమగు మధురానగరము
నప్పుడు కులశేఖరుఁడను రాజు పాలించుచుండెను. పుణ్య
క్షేత్రములలో మోక్షదాయియు మీనాక్షీదేవి కాటపట్టును
నగు మధుర సప్తప్రాకార గోపురములతోను, సహస్రస్తంభ
మంటపములతోను విరాజిల్లుచుండును. తన్నిర్మాణము ల
న్నియు నీకులశేఖర మహారాజే చేయించెను. ఆయన దేవీ
నవరాత్రులు గడు వైభవముతో నచ్చట నేఁటేట జరుపుచుం
డెను. ఆసమయమున నేనుఁగుల యూరేగింపులు, విలు
విద్యాపరీక్షలు, మల్ల యుద్ధములు, గారడీ వినోదములు, వేద

పరీక్షలు, పండిత సన్మానములు మొదలగు ననేక వేడుకలతో
నిండి మధురానగరము రెండవ కైలాసమువలె నొప్పుచుండెను.
దసరా దినములలో నీయుత్సవములు వీక్షింపఁ దన యనుంగు
సోదరుఁడును, ననురాధ పురాధీశుండును నగు విజయునిఁ దోడ్తే
ర కులశేఖరుఁడు తన మంత్రులలో నొకనిఁ దగిన పరివార
ముతో సింహళమునకు మహాలయామావాస్యకుఁ బూర్వమే
ప్రయాణము చేసి పంపెను. మంత్రి పరివారముతోఁ బ్రవే
శించి "మాలానక్షత్రము నాటికైనను దప్పక దయచేయుమ"
న్న ప్రభు వాజ్ఞను విజయునకు నివేదించెను. ఆ యాజ్ఞను సూ
తన విజయుఁడు దలఁ దాల్చి, రాయబారుల కుచిత సత్కా
రంబు లొనర్చి మధురాపురస్థభ్రాతృదర్శన లాలసుఁడై ప్ర
యాణమున కాజ్ఞల నొసంగెను. రామేశ్వరము వఱకును
సాముద్రయానము చేసి యచ్చట సుగ్రీవ వనమువలెఁ గన్ను
ల పండువుగానున్న పాండ్యరాజ్యమునఁ బ్రవేశించి, రాజును
ముఖ్యపరివారమును యేనుఁగులు లొట్టిపిట్టలు గుఱ్ఱముల మీ
దను స్వారి వెడలఁ దక్కిన సిబ్బంది కాల్నడకను బోవుచుం
డెను. ఆదృశ్యము ప్రేక్షకులకు మహదానంద దాయకముగా
నుండెను. కాని యాపరివారములో నొకఁడగు మన విజ
యుఁడు విదూషకవేషము దాల్చి ముడిగాళ్ల బక్క గుఱ్ఱము
నెక్కి పూర్వపురాము బంటును తన ప్రక్కను గూర్చుండఁ బె
ట్టుకొని, పోవుచు వింతయైన సంతసమును జూపరులకుఁ గలుగ

చేయుచుండెను.

వారు మధురాపురముఁ జేరిన వెంటనే కులశేఖరుఁడు కోట వెలుపలి కెదురువచ్చి తమ్ముని నమస్కారము గైకొని గాఢాలింగన మొనర్చి దీవనలిచ్చుచు నాతని క్షేమవార్తయుఁ రాజ్యోన్నత్య విషయములను నడుగుచుఁ దన ప్రేమ వాష్పామృత ధారలచేఁ బ్రియానుజాయాస సంజనిత తాప మపనయించుచుండెను. వీరిని దూరమునుండి వీక్షించుచున్న విజయుఁడు దానిఁ గనిసి పరుగు పరుగునఁ గులశేఖర మహారాజు సమ్ముఖమును దరిసి "సింహళద్వీపాధిపతియగు విజయుఁడను నేను. నేను మీ యనుఁగుం దమ్ముఁడను. నన్ను మీరానవాలుఁ బట్టలేదా! మన శరీరములలోఁ బ్రవహించు రక్తమొక్కటిగాదా! ప్రేమ నను నిజము దెల్పుట లేదా? ఈ మోసగాఁడు నా యాకారము దాల్చి నా రాజ్యమును నీసోదరునిఁ గూడ నపహరించుచున్నాఁ" డని యాక్రందన మొనర్చెను. ఈ విపరీత వాక్యములచే నొక్కింత నివ్వెఱఁ జెంది మహారాజు వారి ద్దరినిఁ దేఱ పాఱఁ జూచి "రాజులు, హాస్యగానినిఁ జెలికానిగా నుంచుకొందురు. కాని యిట్టి పిచ్చివానినిఁ జేరదీయుట నెందునుఁ గాఁడలేదు. దీని వలన మా సోదరున కెట్టి వినోదము గలుగుచున్నదో" యని తమ్ముని హస్తమును దన హస్తమునఁ గీలించి యంతఃపురమునకుఁ గొంపోయెను. మహారాజభిప్రాయమును గుర్తెఱింగిన భటులు వెంటనే విజయుని వెడ

బట్టి వెనుకకు నెట్టిరి.

నవరాత్రములు మిగుల వైభవముతో జరిగిపోయినవి. విజయదశమినాఁడు మహారాజు దర్బారు గావించి తన ప్రజలకు దర్శన మిచ్చి తగినవారికి బహుమతుల నొసంగి సత్కరించి, సాయంకాల ముత్సవముతో శమీవృక్షమును జేరి తత్పూజ లొనర్చి, రాత్రియగుసరికి గోటకుఁ జేరెను. ఈ పది దినములు జరిగిన యుత్సవము దివ్యపురుషుని సాహచర్యము వలన మఱింత శోభాయమానమై ప్రజల మానసముల నలరించెను. మన విజయుఁడును మనము సహితమీ సంతోష సమయమున గోరంత మార్పుఁ జెందక పోలేదు. ఈకార్యము లన్నిటికి మూల పురుషుఁ డొకఁ డున్నాడనియు నాతని మహిమ లనంతములనియుఁ దెలిసికొని తన పాప భూయిష్ఠమైన జీవితమును దలపోసి, పశ్చాత్తాపము నొంది తన్ను క్షమింపుమని మనస్స్ఫూర్తిగా వేఁడుకొని మనశ్శాంతి నొందియుండెను.

అనురాధ పురప్రభువు తన నగరమునకుఁ బోవ త్వరపడుటచేఁ గులశేఖరుఁడు వాని పరివారమునకుఁ దగిన కానుకలొసంగి యేకాదశినాఁడే పయనముఁ జేసి పంపివేసెను. వారును వచ్చిన దారినే మరలి ధనుష్కోటియొద్ద నోడ నెక్కి సింహళమును జేరి యుచితకాలమున ననురాధపుర ప్రవేశ మొనర్చిరి.

ఒకనాటి రేయి శరత్కాలచంద్రికలు తమ వెల్లదనముచే నగరంతయు జలతారుపోత పోయఁగా, దివ్యుఁడైన విజయా

ధిపుఁడు మహదానందమున నుప్పరిగపై నాసీనుఁడై విదూషకు
నిఁ బిలువ నంపి, కొంతవడి వేడుకగాఁ బ్రొద్దు గడపి, తక్కిన
పరివారమును దమ పనులపైఁ బంపి యొంటరిగ తన యొద్దను
న్న ప్రీతవిజయునిఁ జూచి "నీవే నా రాజువు?" అని ప్రశ్నపప్ర
శ్న మొనర్చెను. విదూషకుఁడు వెంటనే చేతులు జోడించి
మోకాళ్లపై సాగిలఁబడి, "ప్రభూ! తమ రెఱుఁగనివేన
ఉంగ నేర్తునే? నేను పాపాత్ముఁడను. నా పాపములను మ
న్నించి నన్ను సంసారాంబుధినుండి దరిఁజేర్చి కరుణించి ముక్తి
ప్రసాదింపుఁ డని" గద్గదస్వరముతో మనవి నొనర్చెను. తో
డ్తోన నా దివ్యుఁడు తన మానుషరూపమును వదలి మందహా
సము వదనము నలంకరింప "నేనేవ ప్రేరితుఁడ నైన దివ్యపు
రుషుఁడను. భగవంతుని యపారశక్తి గుర్తెఱుఁగలేక యహం
భావమున మెలఁగు నీకు నీతివర్తన బోధింప దైవముచే నను
ప్రేరితుండనై యిటు వచ్చితి. నీ రాజ్యమును నీవు గైకొని
భగవంతుని మహిమలఁ గొనియాడుచుఁ బ్రజాక్షేమము నరయు
చుఁ జిరకాలము రాజ్యముఁ జేయుమని" యాశీర్వదించెను.
విజయుఁడు వానికి సాష్టాంగ మొనర్చి మానసికముగా దైవము
నారాధించి లేచి కనులు దెరచు నప్పటికా దివ్యుఁ డదృశ్యుం
డయ్యె.

ఆహా! ఈశ్వరుఁ డెప్పు డేకార్యములెట్లొనర్చునో తెలి
యం గలవారమే? తన విపరీత వేషము మాయమై రాజ ది

[illegible]లో నాల్గు దుర్దారుణమందెను. భగవంతుని [illegible]
త [illegible] [illegible] విజయుండు చిరకాలము పరిపాలనరంబుక
[illegible]గా రాజ్య మొనర్చి తుదినీశ్వర సాన్నిధ్యముం జేరెను.

చతుర్థిక — పసినారి



క. "కరచరణా ద్యవయవముల
ఖరముఖిగన వళులు మొగముపై నిండారన్
శిరసెల్లఁ దెల్లఁబారిన
దామాలిన కృష్ణరాజుఁడు దుర్గారంబానన్"

[భా.ప్రహ.

పారశీకదేశములోని యుస్పహాన్ నగరమునకుఁ బూర్వమార్గమున కంబాలూ యను పట్టణము గలదు.

ఖల్దాశా, కిలట్, గాంధారము మొదలగు రాజ్యములను గొల్లఁగొట్టి తాను సంపాదించిన ధనకనకవస్తువాహనములఁ జరవ్రియాణముచే, ధూళిధూసర పరివృతంబైన సార్థముపై నెక్కొని, యొక్కనాఁడు సూర్యుఁడస్తమించుచుండ శౌర్యంబునకుఁ బ్రఖ్యాతిజెందిన, అస్లాసేనాని, కంబాలూపుర పరివేశ మొనర్చెను.

తత్పట్టణ ప్రభువగు సాదుమా మేడపై విలాసముగా విహరించుచుండెను. అప్పుడు సార్థముచేఁ గావింపబడిన పరాగ మేఘముల మధ్యనుండి ప్రసరించు సంధ్యారాగములోఁ దళతళ మెరయుచున్న గుఱ్ఱముల పల్లంబులయు, కత్తులయు,

రత్నఖచితములైన ఖడ్గముల పిడులును, ఒరలును, బరువుతు మోసిమోసి విసుగునఁ బండ్లికిలించు నొంటెలును, మాసిన దుస్తుల ధరించి ప్రయాణమునః గలిగిన బడలికచేఁ గా ర్చీదుచ్చుకొనుచు వచ్చుచున్న యోధులును గలిగిన దృశ్యము పాదుషా కంటఁబడెను. మనుష్యులును, జంతువులు, నెడతెగని ప్రవాహమువలెఁ గోట గుమ్మమును గొంత సేపటికి దాఁటిపోవ అల్లాఖానుఁడు పాదుషాను దర్శించి వంగివంగి సలాములు సేసి యిట్లు మనవి యొనర్చెను. "ప్రభువువారి శత్రువులు యమ సదనంబున కేఁగిరి. ఖలీఫాలు తమ యాజ్ఞ శిరసా వహిం చి వజరు లంపియున్నారు. వణిక్కులు కర్షకులు - వారివారి ధర్మములను నిర్భయముగా నెరవేర్చుచు దేశమున కపారమైన సంపదను జేకూర్చుచున్నారు. పర్వతరాజులు తమ గర్భగత హేమమును, సముద్రుఁడు తన యంతర్గత మౌక్తికములను రత్న ములను తమకుఁ గానుకగా నంపుచున్నారు. తమ రాజ్యమం తయు సిరుల నోలలాడుచున్నది. బల్లాకాఖలీఫా యొక్కఁడు మాత్రమే తమ శౌర్యముఁ జవిఁజూడ సాహసించెను. కాని వాఁడును శమనుని యతిథిగాఁ జేయఁబడెను. వాని రాజ లాంఛనములు, దుస్తులు, కత్తులు సమస్తైశ్వర్యములును దేవ రహాజారమునకుఁ గొనిరాఁబడె. ఏలికకాయాసము దోప కేని నా వృత్తాంతము గొంతవివరించి మనవి నొనర్చెద." అంత పాదుషా యిష్టసూచకమైన శిరఃకంప మొనర్ప సేనాని యిట్లు

వర్ణించెను:—"బల్లాకా[illegible] సింహద్వార మింకను నొక్క[illegible]మైలు
దూరముండగనే పట్టణము [illegible]లచే నింపబడు నాయుడవుల
దాగుట కను[illegible]లమైన [illegible]లము నాసి సైన్యముల సట నిలిపి
కొలదిమంది భ[illegible]లతో నగరము [illegible]బడితిని. ఇ[illegible] సాహస
మొనర్చుట [illegible] నగరమును మేము [illegible]కొనుటకుఁ గాక యీ
[illegible] బలాత్కారపు [illegible] యుటకు [illegible]ప్పించి, మా ప
[illegible] పాలన[illegible]ము మిా[illegible]
మే మూహించినను, మారాక కో[illegible] సవారు [illegible] యు
[illegible], కాపా[illegible] [illegible] సింహద్వార
ము [illegible]రచి మము[illegible] బాలచంద్రుఁడు వెలుఁగు
[illegible] యాత్రికులను [illegible]మిపుండిరి.
ఆ [illegible] [illegible] వారము వోలె
మేము మా [illegible] [illegible]మి. [illegible] మము[illegible]ల వెం
ట[illegible] సాహస [illegible] [illegible]తెమి. [illegible]టనే మా
సైన్యముతోయు [illegible] మిా[illegible] [illegible] యు [illegible] ది.

[illegible] [illegible]లన [illegible] మినసమ[illegible] [illegible]ము కోటలో[illegible]
భ[illegible]స్యమును [illegible] శిం[illegible]మి. [illegible]ము, గాదెలో ధాన్య
ఫు[illegible] [illegible] మలతో బంగారము, [illegible], [illegible]ములు
కుప్పలు కుప్పలుగా దాఁచి యుంచబ[illegible]. ఆ దుర్గానికి లుప్పుఁ
[illegible]న [illegible] వాహ్యము [illegible] [illegible] క నిమ్న ముల తె
క్కించి మొహగుట[illegible] [illegible] గువలెను, [illegible]లోని పుల్లకండ్లవలెను

తళతళలీను వజ్రవైఢూర్యముల కాంతి కానందించుచుండెను వానిఁ జూచి నే నిట్లంటి. "ఓరీ! ముసలపిసిని గొట్టా! నీకింత ధనముతో నేమి ప్రయోజనము?

నిరర్థకముగా నింత ధనమిచ్చట పాతిపెట్టుటకంటె, విరివిగా దీనిని వెదజల్లియుండిన, నిన్నీ యాపదనుండి కాపాడఁగల కత్తులు, కతారులు వేనవే లిప్పుడు మొలకలెత్తి యుండెడివే? అప్పుడు నీకీర్తికిఁ గళంకము వాటిల్ల కుండెడిది. ఈ బంగారు తునుకలు వస్త్రగింజ లగునా? నీయాకలిబాధ యీవెండి ముక్కలు దీర్పఁగలవా? నీ శరీరబాధ నవిలువలేని రత్నఖచితమైన నగలు తొలగింపఁ గలవా? మృత్యువు నిన్నొడిసి పట్టుటకై యీహారశ్రమముఁ జేరకుండ, నొక్క త్రుటికాలమైన, నీధన రాసులాపఁ గలవా?—"

ఇటికె పండవలె యాఖిపా యామేడలో దాగుటచే వానినా చీకటి కొట్టులో పెట్టి తాళము వైచితి. ప్రాయశః వాడు బంగారు తేనెపట్టుయొక్క గూళ్లలోని తేనె నాస్వాదించి సంతోషించుచుండ నోపు. ఏలనన? తలుపు తెరువుమని యొక పార్థనగాని, యాక్రందన ధ్వనిగాని, బాధనొందుచున్న మూలుగుగాని, వెలుపల కొంచెమైనను వినరాదయ్యె.

కోటలో నిదియు, పట్టణములో నివియు దేవరకు కానుకగా సమర్పింపఁ దగిన వస్తుచయములు సంగ్రహించి, యాబొక్కసపు తలుపును తిరిగి తెఱువ నా లుబ్ధాగ్రేసరుఁడందు

బెద్దనిస్సారఁ జెందియుండెను. శరీరము శుష్కించుటచే వ్రేళ్ళ యుంగరములు జారిపడియుండె. చనిపోవు నవస్థనైనను ధనమును గొంగలించియే యుండెను. సూర్యరశ్మి సోఁకని యరలో నుండుటచే యా శరీరము పచ్చబడి గర్భము వెల్లనై యుండెను. అందుచే నా శరీరము వెడి గర్భముగల బంగారు విగ్రహమువలెఁ గన్పట్టెను.”

చిత్రముగానున్నను నిజమగు నీ చరిత్రను అల్లాఖానుఁడు కంబాలూ పాదుషాకు నివేదింపగానాతని యసాధారణ ప్రజ్ఞకును, కౌశలమునకును, బాదుషా మెచ్చి తానుతొంటి పిసినతనము [illegible] వాని నాగుగాను సుబేదారుగా నొనర్చి తక్కుంగల సేవకులకుఁ దగిన పారితోషికములనిచ్చి, మసీదులను బాగుచేయించి, ప్రతి శుక్రవారము బీదల కన్నదానము చేయుచుఁ దక్కుంగల యనేక ధర్మకార్యము లాచరించి చక్కగా రాజ్యమేలి తుదిఁ బుణ్యగతులాందెను.



పంచ మౌక్తిక—శివపురపు జమీందారుఁడు.



చ. నలువకుఁ గాలుభంగి కలిస పరిభవాంశములందు దేనిచే
నిలిచె, దశావతారవశ నిపీడితుఁడయ్యె మురారి దేనిచేఁ
దొలుచఁ గపాలహస్తుఁడయి భిక్షుకుఁడయ్యెఁ బురారి దేనిచే
నలరవి దేనిచేఁ దిరుగు నాసనకర్మము సత్యమేకదా!

భర్తృహ.

సంయుక్తరాష్ట్రములలో వాణిజ్య చారిత్రిక విషయములఁ బ్రఖ్యాతిగాంచిన కాన్పూరను పట్టణమునకు సమీపమున శివపురమను జమీందారీ గ్రామము గలదు. దానికిఁ బ్రభువు శ్రీమల్లికుమారరాయలు. సిపాయిప్రాబల్యస్థాపనము జరిగిననాటి కాయన కిరువదేండ్ల ప్రాయముగల కుమారుఁ డొకడుండెను. నలుగురైదుగురు పిల్లలు గోలుపోవుటచేఁ గడపటి సంతానమగు నా కుమారుని తల్లిదండ్రులతి గారవముసఁ బెంచుకొనుచుండిరి. ఆ గ్రామమందు రాయలచే స్థాపింపబడిన మధ్యమ పాఠశాలలోని విద్యను పూర్తిగా గ్రహించిన వెనుక నున్నత విద్యకై జ్యోతిమూర్తిని కాన్పూరము పంపవలసి వచ్చెను. కుమారుని నొంటరిగ నిపుడట క్షేమములేక, వారు కాన్పూరములోఁ గుమారుని చదువునకై యొక పెద్ద మేడను గట్టించిరి. పుత్రప్రియుండగు మోహపాశమును త్రెంచుకొనలేక కొంతకాలము కాన్పూరమునను, పుత్రమిత్రతుల్యులగు తమ దైతుల క్షేమము మాటయుటకై కొంతకాలము శివపురమునను, వారు గాపురము నుండుచుండిరి. జ్యోతింద్రినాథరాయలుగూడ తల్లిదండ్రులయెడఁ గను భక్తి విశ్వాసములతో మెలఁగుచుం

డెను. కుశాగ్రబుద్ధి గలవాఁడగుటచే నతఁ డిరువదవయేటనే
పట్టపరీక్షయందు ఉత్తీర్ణుఁడయ్యెను. అంతటితో విద్యాభ్యాస
మును మాని జమీన్ వ్యవహారములఁ జక్కబెట్టుకొని వృద్ధా
ప్యమున తనకు విశ్రాంతి నొసఁగుచున్న తండ్రిగారి సంతోషపఱచి జ్యోతీం
ద్రుఁడు శివపురముననే తల్లిగారుపల్లె సీమ నొసఁగెను జమీప
రిపాలనా విధానమును నేర్చుకొనుచుండెను.

కుమారునకుఁ బెండ్లి వివాహపు వయస్సువచ్చినదని కో
డలను వెదకుచున్న సమయమున, జమీందారు కుటుం
బమున కొక గొప్ప విపత్తు సంభవించెను. జమీందారిణి
యగు శాంతాదేవికిఁ బలిష్ఠమగు జ్వరముగా వచ్చి నాడి
తిష్టులు చెడిపోయె. పిన్నవయస్కు లెందఱు సేవ యొనర్చినను
కార్యములేక యూపిరియుగల పెద్ద కుమారుని విడిచి పరలోక
మున కేగె. చిరకాల స్నేహబంధమును త్రెంచివైచి తనను
దుఃఖసాగరమున ముంచిన గృహిణీ తలంచి తలంచి సదాచింత
చే జమీందారుఁడు కృశించుచుండెను. ఆ పట్ట శీతకాలమున
జరుగు భారతజాతీయ మహాజనసభ యా సంవత్సరము లక్ష్మ
ణ (లక్నో) పురమున జరుగుచుండెను. సమీపములో జరు
గుచున్న దానిని వీక్షింపఁ గుతూహలముగలదని తండ్రితోఁ
జెప్పి యాయన యనుమతిం బడసి జ్యోతీంద్రుఁడు పయన
మయ్యెను.

వ్యవహారము తనచేతి మీఁదుగనే జరుగుచుండుటచేఁ

గావలసిన ధనమును జేతబట్టి జ్యోతీంద్రుఁడు దేశీయ మహాజనసభ జెఱుగునప్పటికి లక్ష్మణ పురమును జేరెను. జను లూరేగింపుతో సభాధ్యక్షుని సభామంటపమునకుఁ గొని దెచ్చిరి. దేశభక్తాగ్రేసరులందఱు వేదికల నలంకరించిరి. వేలకొలఁది సభ్యులు, ప్రేక్షకులు, సభామందిరమున జాతీయ కీర్తనలఁ బాడిన వెనుక నాహ్వాన సంఘాధ్యక్షుని యుపన్యాసమునకై వేచి యుండిరి. వందేమాతరధ్వనులమధ్య నధ్యక్షుఁడు లేచి గంభీరవాక్యములతో దేశీయుల కష్టములను జెప్పి ప్రభుత్వ దొరతనము వారి లోపములను ఖండించి సంస్కరణమునకు మార్గములను బోధించెను. నాటిసభ యంతటితో ముగిసెను. మరునాఁడు నగర సంకీర్తనలతో సభ ప్రారంభమయ్యెను. సభలోఁ గావింపబడిన వివిధ తీర్మానములలో నొకటి జ్యోతీంద్రునకుఁ జాల సంతోసము గల్గించెను. భారతదేశమునకు స్వరాజ్యమును దయచేయ బుద్ధిపూర్వకము నట్లాంగ్ల ప్రజలఁ బ్రబోధించుటకు విదేశ ప్రచారముఁ గావింప సర్వజ్ఞాన సంపన్నులగు స్వార్థత్యాగులు గోరఁబడు చున్నారని యొక తీర్మానము గావింపబడెను. ప్రచారకులలో నొకఁడనుగా నుండుట కుద్యుక్తుఁడనై యుంటినని జ్యోతీంద్రుఁడు సభాధ్యక్షునితో మనవి యొనర్ప నాతఁ డందుల కనుమతి నొసంగె. త్రిరాత్రములతో సభ ముగిసెను.

సభ్యులందఱితోఁ బాటు తానును ధూమశకటము

నెక్కి రాయలు, భరతఖండ పురాతనాధునిక రాజధానియగు ఢిల్లీకిఁ బోయి, యచ్చటనుండి సింధుదేశపు రేవుపట్టణమగు కరాచీ చేరెను. అచ్చట "పీ అండ్ ఓ" యను వాణిజ్య సంఘమువారి పొగయోడ నెక్కి యింగ్లాండు దేశమునకుఁ బయన మయ్యెను.

ఇచ్చట శివపురములో పద్మకుమారరాయలు పది దినములు కుమారుని రాకకై వేచి నిరాశ జెంది తన ప్రాణస్నేహితుఁడగు గగనేంద్రనాథ ఠాకూరుగారి పిలువనంపించెను. ఠాకూరుగారు మహాజలన్యాయాధిపత్యోద్యోగమును జేసి యుపకార వేతనమునంది శివపురియందు నిజ స్వంత భవనమున విశ్రాంతి నొందుచుండిరి. వారిరువురు సమాన వయస్కులును సమాన సంపన్నులునగు కారణమున రాయలకు ఠాకూరునకు స్నేహ మభివృద్ధి యయ్యెను. ప్రతిదినము కాలమును వారిద్దరును చతురంగము నాడుచుఁ గొంత ప్రొద్దుపుచ్చి గుఱ్ఱపు బండి శకటమున విహారమునకుఁ బోవుదురు. వారి ప్రకారము ఠాకూరుగారు దయచేయ నొకనాటిసాయంకాలము రాయ లిట్లు సంభాషణ ప్రారంభించెను:—

రా—సభ ముగిసి నాలుగు దినము లయినను బాబింకను రా కుండుట కేమి కారణమై యుండును?

ఠా—మీ సముద్రాని కుమారుఁడు గావ బోయి యుండె నేమో! అతఁ డేమియుఁ జెప్పలేదా?

రా—స్నేహితులతోగూడ ఢిల్లీపట్టణముఁ జూచి వచ్చెదనని నుడివెనఁట.

వా రిద్దరు మాట్లాడుచుండ టపాబంట్రౌతు కొన్ని యుత్తరములతోఁబాటు వార్తాపత్రికల నందించెను. రాయలు త్తరములఁ జదువు చుండెను. ఠాకురు "పయనీ" రనెడి యాంగ్లదిన పత్రికను జూచుచుండెను. అందు రాకపోకలు దెలుపు చుండు చోట నాంగ్లదేశమున కావారము కరాచీనుండి పో యినవారి పేర్లలో జ్యోతీంద్రనాథరాయలు నామము లిఖింపఁ బడియుండెను. ఆవార్త రాయలకుఁ జదివి వినిపించినంతనే కు మారు నప్పుడే కోలుపోయినంత విచార మాయనకుఁ గలిగి విదేశ గమనమునకుఁ గారణ మూహింపలేక చింతిల్లుచుండెను. దేశముఁ జూచి తిరిగివచ్చెదననియు నిశ్చింతుండై తన స్నేహి తులగు నాంగ్లోండియనులకు తంతినిచ్చి వాని క్షేమ మర సెద ననియు రాయల నోదార్చి ఠాకూరు సెలవు దీసికొని వె డలిపోయెను.

జ్యోతీంద్రుఁడు ప్రాచ్యదేశము విడచి పాశ్చాత్యదేశ మునకుఁ బోవునప్పటికి శీతకాలము సగము గతించెను. శీతల వాయువులు ములుకులవలె శరీరమును చిల్లులొనర్చుచుండెను. చెట్లయాకులు క్రిందరాలి లోయలలోఁ గుప్పపోవుచుండెను.

అట్టిసమయమున రాయలు విచారముచేత వృద్ధాప్య చిహ్నము లినుమడిగాఁ గన్పట్ట నొంటరిగ మేడపైని మెత్త

లుంచిన పేము పడక కుర్చీపై నాసీనుఁడై పారములేని యాలో
చనాబ్ధిలో మునిగియుండెను. ఇనుఁడు పశ్చిమాంబుధి గ్రుంకు
చుండ సంధ్యారాగము గవాక్షముగుండ లోనికిఁ బ్రవేశించి,
చావడికంతయు బంగారుపూత పూయుచుండెను. పెంపుడు
జాగిలము ప్రక్కను బఱచియున్న రంగుల తివాచిపైఁ బరుం
డి కునికిపాట్లు పడుచుండెను. వాతావరణ మంతయు శాంతి
యుతమై యుండెను. దూలముమీఁదనుండి చూరులోనికిం
బరువెత్తు చుంచు చేయు కిచకిచ ధ్వని మాత్రము వినవచ్చు
చుండె. అప్పుడప్పుడా వృద్ధుఁ, క్రొత్తమాటలు వినినట్లు కల
గని తటాలున లేచి భవనమంతయుఁ బిచ్చివానివలెఁ దిరుగు
చుండెను. ఆ పరిభ్రమణమున నొకప్పుడు, తెరచియున్న
ద్వారముగల యొకగదియెదుటను నిలచి, శోక కరుణా రస
పూరిత లోచనములతో లోపలి వస్తువులను జూచుచు నిలు
చుండును. అయ్యది విదేశముల యందున్న తన తనయుని
శయన మందిరము. దక్షిణపు గవాక్షము ప్రక్కను శూన్య
శయ్యయు, చిత్రకళాభిరుచిని దెలుపు చిత్తరువులు గోడపైన
ను, మృగయాసక్తిని దెలుపు తుపాకీగుండ్లవంచి, వంకరక
త్తియు నొక మూలను గనుపడెను. ఉత్తరపు వైపు గవాక్ష
ము నొద్ద దిండ్లుగల యిరుగుడుచేవ కుర్చీయుండెను. ఆ కిటి
కీలోనుండి మనఃకల్పితమైన మానస సరోవర ప్రాంతపు లో
యలను, కాంచనగంగ, ధవళగిరి మొదలగు శిఖరములను గ

నుచుండిన తనయుఁడు జ్ఞప్తికిరా, నాతఁడు కన్నుల నీరు బెట్టు కొని యొకవేడి నిట్టూర్పుతో నచ్చోటు పాసిపోయెను. రాయ లకుఁ బుత్రవియోగము తటస్థించి నప్పటినుండి ప్రతి రాత్రి యు భోజనానంతరము ఠాకూరు చాకలి దివిటీతో దారిచూప సామీప్యమగుటచే రాయల భవనమునకుఁబోవుచుండును. మే ఘావృతనీలపు టాకసమునఁ నక్షత్రియుక్త నిర్మలాకాశమున వర్షమనక, గాలియనక, గడియారము టంగుటంగున నె నిమిది కొట్టుచుండ ఠాకూరు జమీందారుని భవనమును ప్రతి రాత్రియు, జూచుచుండు. అంధకారావృతమైన రాయల మన స్సు ఠాకూరు దర్శనమున వికాసము నొందుచుండెను. సంతస మునఁ గొల్పు శ్రావ్యతమ కంఠముతో ఠాకూరు తన యు ద్యోగపు దినముల వింతలు, పూర్వరాజుల చర్యలు, భోజరా జు ప్రాభవము, వాని యష్టదిగ్గజముల యసాధారణ పాండి త్యప్రకర్ష మొదలగు వాటిని గురించి సంభాషించుచుండ రా యలు కొంతవఱకు పుత్రవియోగ దుఃఖదూరుఁడై యుండెడి వాఁడు. సంభాషణ ముగియఁగానే తన యప్పటి పాట స్ఫు రణకు రా "పాశ్చాత్య దేశమునుండి వార్త లేమైన వచ్చిన వా?" యని ప్రశ్నించును. లేదని శిరఃకంపమొనర్చి ఠాకూ రు "చిన్నతనపు సరదాతీరి కష్టములు నాటిన నాతఁడే తిరిగి రాఁగల" డని వచించెను. ఇద్దరు వృద్ధులును చేతియమాళ్లతో సులోచనములనమలిన మొనర్చి యొక్క చతురంగపుబె

స్తు వేసి కాలవర్తిని తొమ్మిది గంటలు గొట్టఁగనె తన శయ
న మందిరములకుఁ బోవుచుండును.

అఖిల భారతజాతీయ మహాసభాస్థాయి సంఘమువారి
చే పంపబడిన విదేశ ప్రచారకులందఱు తమతమ కర్తవ్యముల
నెఱవేర్చి మాతృదేశమునకు మఱలిరి. ఆ వార్త వినిన రాయ
లు జ్యోతిర్మయుఁడు వచ్చునని కొండంత యాశఁ బెట్టుకొని
యుండె. "ఆశియా" పొగయోడ బొంబాయి రేవునొద్దకుఁ
జేరినట్లు పత్రికలలోఁ బ్రకటింపఁబడియె. తనయుని రాక
నుండి తండ్రియు దానివెంట నాతని పెద్ద శకటమును వచ్చి
శ్రవణనయనముల కానందమిచ్చునని కూతుఁడు వేచియుండెను.
చక్రముల చప్పుడును, నవుకరుల సందడి, వీథులోని పిలుపు,
మెట్లపై చప్పుడు వీనిపై యాతురతతోఁ గాచియున్న యావృ
ద్ధుఁడైన తండ్రికిఁ గాలొకచోట నిలువదయ్యె. కాని యాత
ని యాసలన్నియు వడియాసలయ్యె. పుత్రుఁడు రాలేదు.
కాని పుత్రుని స్వహస్త లిఖితలేఖ యొకటి వచ్చి చేరె. ఎ
ప్పటివలె రాత్రి కాకూలు దయచేయు నిస్సాగరిష్ఠుఁడైన బ్రా
హ్మణుఁడు మంత్రముల స్వరలోపము లేకుండ జాగ్రత్తతో
బఠించునట్లు రాయలు రాత్రిముఖులో బ్రహ్మాండ లిఖిత లేఖను తూ
చాలప్పటివఱకుఁ జదివి వినిపించెను. ఆ లేఖయందు, భయంకర
మహాసముద్ర మధ్యమున తన యోడ ప్రయాణమును, విచ్చ
లవిడిగాఁ దానొంటరిగ భూప్రదక్షిణము సేయుటయందలి యు

త్సాహమును, వేటకై పెంచిన యడవులలోఁ దాను జేయు హరిణవధలను, లండనునందలి వెష్టుమినిష్టరు దేవాలయము, హైడ్ పార్కు, వివిధజంతు ప్రదర్శనశాల, మొదలగు చిత్రములును, ఆంగ్లేయుల యాచారములు, వారి స్వేచ్ఛాభిలాష మొదలగు విషయముల ననేకముల జ్యోతీంద్రుఁ డాలేఖయందు వర్ణించియుండెను. వేలకొలఁది సభ్యులుగల కార్మిక సభలలో ననేక స్థలముల భారత నాగరికతయొక్క యౌన్నత్యమును, ప్రజల హృదయములందలి స్వరాజ్యాభిలాషయు ఘనత: జెందిన శ్రీ విక్టోరియారాజ్ఞి పరిపాలనము మొద లిప్పటివఱకు నాంగ్లేయు లొనర్చిన మేలును, ప్రభుత్వోద్యోగుల సానుభూతి రాహిత్యత రైతుల దుస్థితి చేతిపనులయొక్క క్షీణదశేత్యాది మాతృదేశ విషయకోపన్యాసములు, విపులముగా నా లేఖయందు వ్రాయఁబడెను. ఎచ్చటికిఁ బోయిన నచ్చటి యాంగ్ల కుటుంబములు, తన్ను కుటుంబములోని యొక వ్యక్తిగనే భావించుచుండినవనియు, నచ్చట స్త్రీలు శ్వేతవర్ణులై, కిన్నరస్వరముగలవారై, ప్రేమపూరిత హృదయులై యుందురనియు, నింక ననేక విషయముల నెన్నియో, వర్ణించి జ్యోతీంద్రుఁడు నవలవంటి తన లేఖను బరిసమాప్తి నొందించెను.

దీనినంతయు విస్మయముతో నాలకించుచుండిన గగనేంద్రుఁడు నవ్వుచు నిట్లనెను. "ప్రఫుల్లకుమార! మన శైశవ

మును తలంపునకుఁ దెచ్చుకొంటిమేని మన యిందుప్రిని చరిత్ర మంతయు స్వాభావికముగనే మనకు దోఁచును. మన మిప్పు డాప్రాయమున నుండిన మనముగూడ నిట్లే దేశమునకై త్యాగమొనర్చి యుందుము. విదేశముల వింతలఁ జూడఁ బోయి యుందుము. వేఁటాడ నిచ్ఛగించి యుందుము. కాని ముదిమి రెండవ శైశవమని పెద్దలు సెప్పుదురు. కాన మన మీ నాలుగు గోడలమధ్య నుండుటయే శ్రేయము. లేనిచో మనమా యాంగ్లస్త్రీల వలలో జిక్కియుందుమేమో? పురుష మనస్సెంత దృఢమైనఁ బువ్వుఁబోఁడి। వికృతిపై కొన్న సెగపొంత వెన్న గాదె" యను నబ్బయామాత్యకవీంద్రు పలుకులెంతయు నిక్కంబు.

ఈవాక్యము లా ముదుసలి జమీందారుని మనంబున ననుమానవహ్నిని రవులు కొల్పెను. కిటికీ యద్దముపై మెఱుపు ప్రకాశించి, వెంటనే యదృశ్యమగునట్లు నిరాధారమై యనిర్వాచ్యమైన సందియ మాతని హృదయమున క్షణమాత్రము దోఁచెను. కాని యతఁ డేమియు తేలక కొంతవడి మౌనము దాల్చి వాడుక ప్రకారము చతురంగపు టెత్తొకటి ఠాకూరుతో వైచెను. ఇట్లు దినములు, వారములు, మాసములుగూడ కాలగర్భమున నిమిడిపోయెను.

ఒకనాఁడు మృత్యుదేవతవలె రెక్కలు గట్టుకొని యొక్కవార్త యా మూడుకాళ్ల ముదుసలి హృదయము పగులునట్లు వచ్చి చేరెను. వాయువేగముతో వచ్చిచేరినదా వార్త!

పిడుగువంటిదావార్త! శివపురము జమీనునకు భావికర్తయు ప్రిపుల్ల కుమారుని ప్రాణమునగు జ్యోతీంద్రుఁ డొక యాంగ్ల స్త్రీనిఁ బరిణయ మాడెను. హిందూమతమునకు వ్యతిరేకముగ క్రైస్తవ కన్యను జేపట్టె! ఇంకేమున్నది!! రాయలు చేతిలోని జాబక్కడ జారిపడియె. హృదయతంతువులు భేదింపఁ బడినను "హా" యనఁడయ్యె. రక్షకుని రక్షణ గోరఁడయ్యె. కుమారుని దూలనాడఁడు. శాపవాక్యమా నోట వెలువడ లేదు. చేతులతో లేవనెత్తిన, ప్రాణము బోవ నేలగూలు నినుక కంబమువలె, నాజానుబాహువైన యా మానిసి నిలువునఁ గూలబడియె. నొడ నరములపట్టు సడలె. శిరము వ్రేలఁ బడెను. ఏమి! మృత్యు ముఖమునఁ బడుచుండెనా? అవును. అంత్యదశ సమీపించినది. మృత్యు గహ్వరమునఁ బడఁబోవుచు నా పేరిమగల తండ్రి పాపుల పాపములను బోఁదోలు పావనుని గూర్చి యిట్లు ప్రార్థించె. "వివేకభ్రష్టుఁడై ధర్మచ్యుతుఁడైన జ్యోతీంద్రుని జగదీశ్వరుఁడు క్షమించి రక్షించుగాక." ఇవియే యాతని యంత్య వాక్యములు. దేహము సురులను బాసి కట్టెయయ్యె. పాప మాతనికిఁ బుత్రునిఁ జూచు నావసర మంతటితోఁ దీరిపోయెను.

కొన్ని సంవత్సరముల నటుకా జమీందారీ భవనము నిర్మానుష్యమై యుండె. బలి యొసగిరమిడువారు లేక కాకము గూడ నాయెంటకుఁ జోవిడిచె. తోటలు పల్లేరులతో నిండియుండె.

గృహపాలకత్వమున కొక "దర్వాన్" దప్ప నింకొక వ్యక్తి యచ్చట గానరాదు. నౌకరులు రాత్రిరాక మానిరి. భవంతియంతయు బాడువడియుండెను.

చివరకొక శీతకాలమంతమై వసంతకాల మారంభమగుచుండ గగనేంద్ర నౌకరుగా రొకనాడు వచ్చి శివరాయుల భవనము వంకకు నడచుచుండెను. "ఉత్తరాయణమునందలి దీర్ఘదినమైనను, సూర్యాస్తమయముతో నంతము గాక మానదు. కృష్ణపక్షమంతయు దీర్ఘముగా గాన్పించినను, శుక్లపక్షము రాక మానదు." అని యనుకొనుచు పాటుబడుచు నాతడు దర్వాను నింటియొద్ద నిలచి వానితో నిట్లు చెప్పె. "ఎట్టకేలకు మా కుమార జమీందారుగారు తిరిగి యీ జమీందా[illegible] నింటికి మరలినారు. ఏడు నాళ్ళలో గృహప్రవేశ మహోత్సవము జరుగును. ఇల్లంతయు శుభ్రపరచి వెల్లవేయించి తోరణములు గట్టి యలంకరింపుము." "అట్లే యగును! నేత్రము లిప్పటికి సఫలత గాంచును. అక్కడ సమస్తము నేనలంకరించి సర్వము నాయత్తపఱచెదను." అని దర్వాన్ జవాబు చెప్పెను.

జ్యోతీంద్రుడు వచ్చెడు దినమున సూర్యోదయాదినుండి శివపురమున సందడిగా నుండెను. పురమంతయు తోరణములచే నలంకరింపబడియె. జ్యోతీంద్రుని రాకకై చిరకాలము వేచియుండిన పక్షిపిల్లలవలె రాయలు హృదయము తన యుద్యానవనములోని సమాధిలో నుండెను. ప్రేమ పూరిత

నైన యా హృదయము తనయుని రాక విని యుప్పొంగునట్టి హృదయము, మట్టిలోఁ గలసిపోయెను. దేశదిమ్మరియగు పుత్రునిఁ జూడఁ బోవలసిన పాదములు, కౌగలించుకొన వల సిన హస్తములు, ముద్దులిడఁదగు ముఖము, మట్టిలోఁ గలసి పోయె.

రాత్రి నైలువచ్చు వేళకు మందిరమంతయు, దీపకాం తులతో నిండియుండె. కొంత సేపటికి చక్రముల ధ్వని, గు ఱ్ఱముల డెక్కలచప్పుడు, చబుకు శబ్దము, మనుజుల సందడి వినవచ్చెను. ఎట్టకేలకు జ్యోతీంద్ర దంపతుల పితార్జిత భవ నమునఁ బ్రవేశించిరి.

చావడిలో గగనేంద్రనాథ ఠాకూరుగారు జ్యోతీంద్ర దంపతులకు స్వాగతం బొసంగిరి. నూతన జమీందారిణి యె ట్టిదియో యామె హిందువుల నెట్లు జూచునో, యని ఠాకూరు చాల దిగులుజెంది యుండెను. ప్రాచీపశ్చిమ్యల సమ్మేళన మాయన కిష్టమే. కాని ఖండాంతర మతాంతర వివాహము లాయన యెరిగినంత వఱకు సుఖదాయకములుగా నందునఁ దద్విముఖుఁడై యుండెను. ఈమె యేనాటకకర్త్రియో, యే కార్మిక స్త్రీయో, యేవిద్యా విహీన మానినియో యని యాయన సంశయించెను. కాని యామెను జూచినంతనే యా మె సత్కుల ప్రసూత యనియు, విద్యావతియనియు, సౌంద ర్యవతియనియుఁ దెలసికొని యానందించెను. ఆమె యంద

మిట్టిదని వర్ణింపఁ దరముకాదు. వర్ణనాతీతమైన సౌకుమార్య
ము, వినయము, గౌరవనీయమైన యాకారము, వర్చస్సు,
మమాత్మకటికి వరింపఁదగిన చక్కదనము, ఠాకూరు కరస్పర్శ
మొనర్చినప్పటి యా హస్తముల మృదుత్వము, రక్తిమ, మిగు
ల రమణీయముగను, ముద్దులు మూటగట్టుచున్నట్లును గన్ప
ట్టెను. తనతో నాంగ్లేయభాషలోగాక హిందీభాషలో స్వ
చ్ఛముగను, వ్యాకరణయుక్తముగను నామె మాట్లాడుట విని
యతని చెవుల నతఁడే నమ్మలేకపోయెను. అప్పుడు జ్యోతీం
దుడిట్లు పలికె. "నా యుత్తరమున వ్రాసిన వర్ణన హిందు
వులకు సామాన్యమైన యుత్ప్రేక్షలలోఁ గూడినదిగాక లోప
భూయిష్ఠమని మీరిప్పుడు గుర్తించిరనుకొనెదను. జీవిత
మంతయు గలసి గడుపవలసిన సహధర్మచారిణి నెన్నుకొను
టకు ప్రాప్తుడైన పురుషునకు స్వతంత్ర మివ్వవచ్చునని మీరిప్పుడు
తోఁచకపోదు."

మరుసటి దినమునుండియు నూతన దంపతులు మ్యూస్సైకె
లయందు శకట మారోహించి, విహరించు నప్పుడు ప్రజలు
గుంపులు గుంపులుగాఁగూడి తేరిపారఁ జూచుచుండిరి. జమీం
దారిణి హైందవ స్త్రీవలె దుస్తులను ధరించి యుండుటచే విదే
శ స్త్రీయని యెవరును నమ్మలేదు. నంతసమున ప్రభుదంపతు
ల నంద గాశీర్వదించుచుండిరి. రెండు దినములు పోయినతరువా
త ఠాకూరు రహస్యముగ, జ్యోతీందునితో నిట్లు సంభా

పించెను:—

శా:—నీవు క్రైస్తవమతముఁ బుచ్చుకొంటివా?

రా:—ఏమట్లు ప్రశ్న వేసితిరి?

శా:—లేకున్న క్రైస్తవస్త్రీ పాణిగ్రహణ మెట్లొనర్చితివి?

రా:—ఎవరిమతము వారవలంభించుచున్నను వివాహచట్టము (Livil marriage act) ప్రకారము వివాహపత్రమును వధూవరులు సంతకము చేసినఁ జాలును. అందుచే నట్లొనర్చితిమి. అయినను నాసతికి హిందూదేశమన్నను, హిందూదేశ ప్రజలన్నను, హిందూ మతమన్నను చాలగౌరవము గలదు. ఈమె యూనిటేరియన్ క్రిస్టియన్. అది మన బ్రహ్మమతము వంటిది. క్రీస్తును దేవుని తనయుఁడని యామతము వారు నమ్మరు.

శా:—బాగుగనే యున్నది. కాని నేనొక్క సంగతి మనవి చేసెదను. కోపగింపక విని యాలోచింపుము. మన హిందువులు మార్పున కొకపట్టున నియ్యకొనరు. మన వేదమతమును వదలినవాఁడు హైందవుఁ డనిపించుకొనఁ జాలఁడు. శాశ్వతముగా శివపురమునకు హైందవేతరుఁడు ప్రభువగుట ప్రజలకు సంతోషదాయకముగా నుండదు. నీ వింకను హైందవుఁడవు గనుకను, నీ యర్థాంగి హైందవ సానుభూతిగలది గనుకను క్రైస్తవమతమునం దెక్కువ పట్టుదల గలదిగాదు గనుకను నేనొక సలహా నిచ్చెదను. అట్లుచేసిన బాగుండునేమో యాలోచింపుము.

రా:—మీరు నాకు పితృసమానులరు. మీరు సెలవిచ్చిన దంతయు నిక్కువము. నే ననుసరింపఁదగిన పద్ధతి ననుమతించు వేఁడెదను.

శా:— స్వామి దయానందసరస్వతులవారు స్థాపించిన యార్యసమాజమతము నీ వెఱింగియే యుందువు. ఆమతమునకును తొంటి హైందవమతమునకు నావంతయేనియు భేదములేదు. మహామ్మదీయులను క్రైస్తవులను, "శుద్ధి" చేసి యార్యమతములోని కిప్పుడు గలుపుచున్నారు. దానికి శ్రీ శ్రద్ధానందస్వాములవారు బద్ధకంకణులై విశేషప్రయత్నముఁ జేయుచున్నారు. కావున నీ శ్రీమతి కీవిషయముల బోధించి, యామె యంగీకారమును బొందితివేని "శుద్ధి" వ్రతము జరిగింతము. నీతండ్రి యాజ్ఞకు వ్యతిరేకముగా నీవు సంచరించినను, నిన్నాయన యాయుష్మంతుఁడవుగా జీవించె నేగాని, శపించి యుండలేదు. నీవు జాతిభ్రష్టుఁడ వైతివన్న భీతిచే నవమానమును సహింపలేక యాతఁడు ప్రాణత్యాగ మొనర్చె. సూర్యోదయాత్పూర్వమునఁ జీకట్లు దట్టముగా నుండునట్లు, చెడినగాని నెవ్వఁడు బాగుపడ నేరఁడు. ఎంతచెడిన వాఁడు సులభముగా నేఁడైనను బాగుపడును. కావున నిహపరసాధనమైన నీ తెరువుఁ బరికింపుము.

రా:— నేను దీని పర్యవసానముఁ జెప్పెద. నేటికి సెలవిండు.

అని నమస్కార మొనరింప శాస్త్రిగారు దీవించి తన గృహమునకుఁ బోయెను. మఱునాఁడు వారు కలసికొనినప్పుడు

జమీాందారిణి స్వయముగ వచ్చి శాకూనకు నమస్కరించి తన ప్రియుని యిష్టానుసారము నడచుకొనుటకుఁ దన కెట్టి యాటంకమును లేదని మనవిఁ జేసెను.

అనతి కాలములోనే శుద్ధిపత్రము సల్పఁబడెను. జమీాందారిణికి విభావతి యను నామముంచఁ బడెను. యథావిధిగ వేదోక్తముగ వధూవరులకు వివాహ మహోత్సవము జరిగెను. త్రిరాత్రములగ్ని వేల్పఁబడియె. నాలవనాఁ డూరేగింపు టుత్సవ మతివైభవమున జరిగెను. పుర వీధులలోని యుప్పరిగెలనుండి పుణ్యాంగనలు సేసలు చల్లిరి. శివపురపు యువరాజు పట్టాభిషిక్తుఁ డయ్యె. ప్రజలత్యంతానందమును వెలిబుచ్చిరి.



షష్ఠమోర్మిక—పక్షిమారణము.



చ. శరనిధి దాటనావయును సంతమసంబుడిగింప దీపముల్
వరకరి శిక్షకంకుశము వాయువుగూర్పఁగఁ దాళవృంతముల్
వెరవునఁ జేసె బ్రహ్మ"— భర్తృహరి.

అది వసంతకాల మగుటచే చెట్లు చేమలు చిగుర్చుట ప్రారంభమయ్యెను. వసంతాగమమును సూచించుచు, కోకిలము క్రొత్త కోడలువలె నేమూల నుండియో సన్నని గొంతుతోఁ గూయ నారంభించెను. బాలురు కోకిల కూజితంబులవిని మారు కూయ వాటికిఁ జలమభివృద్ధిగా హెచ్చుకంఠముతో నవి కూయుచుండెను. వసంతునిరాకకలరి వనలక్ష్మి పూలచే నలంకృతయగుచున్నదాయనునట్లు ప్రతిచెట్టును, ప్రతిలతయును, పుష్పించుచుండెను. చిగురుటాకులు మెసవుటకును, పుష్పములలోని మకరందము గ్రోలుటకును, కొండముచ్చులు, సీతాకోక చిలుకలు చెట్లపైఁ దాండవమాడుచుండెను. పక్షులు గుంపుగూడి యొండొంటి సహాయమున గూండ్ల నతి నిపుణతతోఁ గట్టుచు, తమ యండముల యింపుగఁ బొదిగి, సంరక్షించి, భగవంతునిచే నేర్పఁబడి యాయనకే కాని గోచరముగాని చక్కనిపాటలచే నా సృష్టికర్త స్తుతిని జేయుచు ప్రజల కమందానంద మొ

డఁగూర్చుచుండెను. ఋతుభేదమును బట్టి స్థలాంతరమునకుఁ
బోవు హంసలు మొదలగు ఖగములు చవలఁ గలకలారావంబు
లొనర్చుచు శ్రేణులు గట్టిపోవుచుండె. కాకులు నోళ్లు తెఱచి
"కా కా"యని "పుట్టి-చినవాఁడాపట్టుకొని పోరాబూర్ణగంపదగ్గ
రకు"ను సణ్గుఱచుచుండె. చుట్టుపక్కలనున్న మంచప్పుడే కర
గ నారంభించుటచే హిమబిందువత్సర్వత్రప్రాంతమందలి సెలయేళ్ళు
దగుల నారసి ప్రవహించుచు నెత్తైన పర్వతములనుండి చను
ను నేలకు యేటవాలుగాఁ బడునప్పుడు నురగతో నిండిన నీటి
బిందువులను పైకిఁ జిమ్ముచు నందు ప్రతిఫలించు సూర్యకాం
తిని విడదీసి యింద్రధనస్సులఁ గావించుచు నుండెను.

ఇట్లు మని సర్వజనమానసోల్లాసిని యగుచుండ ననేక
సంవత్సరముల క్రిందట పాటలీపుత్ర పరిసరప్రాంతమున స్వర్ణ
పురమను గ్రామమునం దేరువాక సాగించుచున్న కర్షకులకు
మాత్రమీ పక్షుల రొదలు, తమ కృషియొక్క భావిఫలము
నకు విఘ్నసూచనములుగాఁ దోఁచి మనస్సునకు విచారము
గలిగించెను. వారు తలలూపి యాపక్షి సముదాయము నంత
యు నిర్మూలింప సమనిశ్చయులైరి. తోటలలోను, పొలముల
లోను నిలువబెట్టిన వెఱ్ఱిబొమ్మలనైన సరకు గొనక, కప్పముల
ను గొను నా ద్రోహులకు దగిన శిక్ష విధించుటకై యాయూ
రివారు గ్రామకచేరిలో నా సాయంకాలమే సభ గావింపఁ ద
లఁచి వెట్టివానిచే ప్రజలకందరకు వర్తమాన మంపిరి.

ఊరుమధ్య నొక రావిచెట్టును, వేపచెట్టును గలిపి వివా
హముఁ జేసి వానిచుట్టు నొక విశాలమైన వేదికను గ్రామాధి
కారి వేయించి యుండెను. అదియే యా సంగారి గ్రామ కచే
రీ. సాయంకాలము చంద్రశాలవేళ యూరి [illegible] యొక్కొక్కరే
యచ్చటికిఁ [illegible] చిరి. గ్రామమున నొక శివాలయము
నొక విష్ణ్వాలయమునుండె. [illegible] గ్రామాధికారులకు మునస
బు కరణములకు మాత్రము పెంకు మేడలున్నవి. ఆ యిండ్ల
నూఁడి వారు దిగి సమతోనే యా సంగారి ప్రవేశయాత్రము ని
లచినదన్నట్లు స[illegible]ముగా నెట్టుచు, తాంబూలచర్వణ ము
నెప్పుడు వచ్చి యగ్రాసనము నలంకరించెను. [illegible], ప
క్కాలువ వస్త్రనాయు [illegible] ముతో తమ [illegible] మిం
చినవాఁడు లేఁడని యు, ప్రాయము [illegible] గృహస్థుఁ డొకఁ
డు [illegible] చిన్నముక్కల [illegible] ముతో [illegible]
చి [illegible] వచ్చి గ్రామాధికారుల [illegible] సంభ్రమము
దెను. విద్యలన్నియు తన కుక్షిలో నిముడ్చుకొనుటచేఁ [illegible]
మో యనునట్లు చిన్న [illegible] గలిగి స[illegible]కాలములయందును
గూర్చుని పాఠముల గజ్జుపుంటుటచే వ్యాసముల [illegible]
తత్ఫలముగా స్థూలకాయుఁడైన పండితుఁడను మేఘసందేశము
లోని శ్లోకము స్ఫురణకు రాగ, ధ్యానమునంకఁ [illegible]
తన్మయుఁడై యున్నను, అభ్యాసవశమునఁ జావడిఁ [illegible]
క్కడి వారందరు లేచి సమస్కరించి యాదానగొన యున్న

శాసన మర్పించిరి. ఆ వెనుక నా యూరి పురోహితుండును పూర్వాపరకర్మలకు రెంటికిని కర్తయునగు రామచంద్రఘటోపాధ్యాయుఁడు నీరుకావి ధోవతులను ధరించి యంగవస్త్రము మొకభుజముపై నిడుకొని చేత పంచాంగమును బుచ్చుకొని వచ్చి యీ సభ నలంకరించెను. వారము దినములలో తన శిష్యబృందములయిండ్లలో రాఁబోవు శుభాశుభముల నాదువ తన జాబితానుండి చదివి వినిపించుచుండెను. మరికొంత సేపటికి తన రైతులు, శిల్పకారులు, కర్మకారులు మొదలగు వారరుదెంచి సభను కిటకిటలాడు నట్లొనర్చిరి.

తత్సభ కాయూరి సంపన్న గృహస్థుఁడైన భువనేంద్రరాయి చౌదరి గారగ్రాసనాధిపత్యమున కొంతయుఁ దగియుండిరి. ఆయన పక్షుల నేల వధింపవలెనో సభ్యులకు నచ్చునట్లు సహేతుకముగా ప్రసంగించిరి. చిన్న పెద్ద తారతమ్యములులేక యున్న పక్షుల యాయువు మూడు సమయము సంభవించెను. అ సభలోనివక్తలలో దాదాపందరు నా పక్షులయెడల శత్రుభావమునే వహించి ప్రపంచములో నవి చేయుని యకృత్యములు లేవనియు, సమస్త సస్యముల నాశనముసేయు పక్షుల నీశ్వరుఁడేల బుద్ధిహీనుఁడై సృజింపవలెననియు మొదలగు విషయముల వక్కాణించిరి. ఆయూరి యుపాధ్యాయులవారు మాత్రము పక్షుల పక్షమూని వాదింప కృతనిశ్చయులై లేచి పదిమందితోఁబాటు తప్పుచేయుటకంటె నొంటరిగానైన న్యాయ

మార్గమున నిలచుట శ్రేయమని తలఁచి యి ట్లుపన్యసించె.
"సభాధ్యక్షసహిత సభ్యులారా! ఇంతవఱకు జరిగిన యుపన్యా
సములకు మీరొసఁగిన కరతాళధ్వనులు మీ యందరి యభి
ప్రాయమును పక్షులకు వ్యతిరేకమని సూచించుచున్నను నే
నిక్కడ ధైర్యముతో వాటి పక్షమూని ప్రసంగింపఁ దలంచుట
సాహసముగనే గనుపించును. నా వాక్యములు మీకు విన
సొంపుగా నుండవని తెలిసియు నోరకుంగని ద్విజులపక్షమునఁ
గొంత జెప్పుట నాధర్మమని తలఁచి మీ భూషణదూషణముల
నరకుగొనక, నాచెప్పఁ బూనినది నిర్భయముగాఁ జెప్పెద. సా
వధానులరై యాలకింప వేఁడెద. ఏ ద్విజశ్రేణి తమ మధుర
గానముచే దుఃఖభూయిష్ఠములగు మన మనసుల రంజింపఁ జేయు
చున్నదో, యేద్విజసమూహము తమ శ్రావ్యతమసూచితంబు
ల వీణా గానరసము లొలుకు పాటలబాడు సంగీత విద్యావి
శారదులవలె మన కర్ణానందము గావించుచున్నదో, యేశకుం
తసంతానములు తమ [illegible] చేతను, చిత్రవర్ణముల
చేతను, మన పట్టణమును స్వర్గతుల్యముగా జేయుచున్నవో
యట్టి విహంగములఁ బరిమార్ప మీరు తీర్మానించుచున్నారు.
ప్రాతఃకాలముననే లేచి, యాకసంబున నెగసి యా యనంతు
ని యనంతమహిమల గీర్తించు భరద్వాజములును, దేవేంద్రుని
చేతను, వీతిహోత్రునిచేతను గౌరవింపఁ బడిన జాతికిచెందిన
డేగలు, పావురములును, యుద్ధములలో చాకలవలె నిర్భయ

ముగా వార్తలనుదెచ్చు బంగారు పిచ్చుకలును, యే వృక్షాగ్ర
ముననో గూర్చుని శ్రావ్యముగా గానమొనర్చు శుకపిక శారి
కలును వనముల మేతమేసి యన్యుల కెన్నఁడు నెగ్గుసేయని త
దితర పక్షులను దునుమాడఁ దలపెట్టుటేటి న్యాయము? చంప
దలఁచినచో నెట్టిలాభము గొందురు? శరీరమును దాచుకొని
సోమరులై, పొడమునకై యితరుల పీడించు బపనికలవలెఁగాక
కాయక్లేశ మొనర్చి యాహారమునకై యే యేలుగుబామునో
యేమిమితనో వెదకుచు, మార్గవశమున లభించు యేగోధుమ
గింజలో, యవలో, పప్పులో కబళించి, మీ పంటలలో నణు
మాత్రము పాడ్గొను పక్షులవలని నష్టపరిహారమునకే గదా
మీరిట్టి దురంతమున కొడిగట్టిరి! పక్షులు తినినంతమాత్రమున
దరిద్రము రాదని నాదృఢ విశ్వాసము. మీ తోటలలో నా
కటిరెండు పండ్లు నష్టపడినను, తత్ఫలములోని రసము కంటెను
మాధుర్యమైన గానముచే, పిలువని పేరంటముగ మీ వనసం
తర్పణ బుల కేతెంచి పక్షులే మీకు వినోదమును గలిగించుచు
న్నవను మాట మరచితిరా? ఈప్రకృతి సృష్టిలో నెట్టి విచిత్ర
మును ప్రదర్శించుచున్నవో మీరు పరిశీలించితిరా? ఎవఁడా
పక్షులకు భాషనుగల్పించెనో యెవఁడు వాని యభిప్రాయముల
కట్టి విడిచి పాయిలోఁబెట్టినట్లు వాఁడు మాటలచేఁగాక మధు
రమైన గానముచే నన్యోన్యాభిప్రాయములు దెలిసికొనునట్టి శ
క్తి నొసంగెనో యట్టి సృష్టికర్తయొక్క సామర్థ్యమును గురిం

చి మీరెవ్వరైనఁ దలపోసితిరా? మానుషశక్తిచేఁ జేయఁబడి
న యే వాద్యవిశేషముగాని యట్టి శ్రావ్యగానము చేయఁగల
దా? అవి వృక్షాగ్రముల నివాసముగా నేర్పరచుకొనుటలో
నుద్దేశ్యమేమి? వాని యాశయము స్వర్గనివాసమే గనుక
తత్పరమావధిఁ జేరుట కయ్యది కొంత సహాయపడుననిగాదా?
కోకిలలు మాని, కులాయకాలములఁ బుల్బుల్ వలె సాయంకా
సమునఁ జేసినప్పుడవి యొనర్చు కలకలములు సామసంగీతములు
చేయు వినోదములు, కఠినహృదయునకైన మోహావేశము గలిగిం
పఁ జేయదే! సృష్టిలో నెచ్చటనో యొకచోట పరీక్షణమును
సూర్యాస్తమయమగుచునే యుండు నన్న విషయము మీ రె
ఱింగినదేగదా? ఇట్టు సంతత సంతోషకారకములగు నిరపరా
ధములునగు పక్షుల శిక్షించు టెట్టి న్యాయము. విహంగవిహీ
నములైన తోటలు, నడవులు, చెట్లుకొమ్మలనుండి వ్రేలాడు
గూడుల నొక్కక్షణమాత్రము మీ మనఃఫలకముల చిత్రిం
చి తిలకింపుడు. పిచ్చివాని మనస్సునం దర్బిల్లిగా సాలిగూడు
వలె నల్లుకొను నూహాపరంపరల మధ్యను వాడగట్టు వర్ణరా
హిత్యమైన యనన్వయపు వాక్యములవలె నవియుండును. అతి
జాగ్రతతో మీరు పండించిన పంటను బండ్లమీద నింట్లకుగొ
నిపోవునప్పుడు స్వాభావికముగా వెంటఁబడు పక్షుల కిలకిలా
రావములు లేనికొఱఁత పశువులయంబారవంబులుగాని, మేకల
మందల మేక కేకలుగాని తీర్పఁగలవా? ఎండవేళ మీమిం

పనులు మాని చెట్లనీడను మీరు పొలములలో విశ్రాంతి గొ
నునప్పుడు చెవులు చిల్లులు పడునట్లు గీపెట్టు కీచురాయి, ఈ
లకోడి, మిడుత, గొల్లభామ మొదలగు క్రిముల రొదలు,
మీకు శ్రావ్యముగ నుండునా? పక్షులను మీరు దొంగలు,
దోపిడికాండ్రని యనుచున్నారా? కాదుకాదు. మీ తోట
లను, పొలములను కానరాని వందల కొలది శత్రువులనుండి
కాపాడు వీనిని రెక్కలుగల రక్షకభటులనియే చెప్పవలెను.
అగ్రాసనాధిపతిగారు కాలవిలంబనము సహింపక తొందరపె
ట్టుచున్నారు. కావున నింకొక్క మాటమాత్రము చెప్పి నా
యుపన్యాసమును ముగించెద. నా యుద్యోగధర్మము ననుస
రించి మీపిల్లలకు ముఖ్యముగా నేబోధింపవలసినది భూతదయ.
జీవులయెడల సహనము, అహింస, భగవంతుని సర్వశక్తిత్వ
మును ప్రకటించు ప్రాణులను గాపాడుట యనునవి. కాని,
మీరు మీ నడతలవలనను, మీచట్టములవల్లను, మీ యుప
న్యాసముల వలనను, నే బోధించుదానికి వ్యతిరేకమును మీ
పిల్లలకు గఱపుచున్నారు. తల్లిదండ్రులకును, ఉపాధ్యాయుల
కును, అభిప్రాయైక్యత లేనియెడల, పాఠశాలలోని విద్యవలన
లాభ మిసుమంతయైన నుండదు. మఱియు సృష్టిలో సృజింపఁ
బడిన ప్రతిదానివలన నేదేలాభ ముండియేయుండు. అగ్రాస
నాధిపతిగారు చాలింపుమని సంజ్ఞచేయుచున్నారు.
ఇంక విరమించెదనని" కూర్చుండెను. పండితుని యుపన్యాసము

ముగిసిన వెంటనే ఎండిన యాకులమీద నడచినట్లు కలకలము
సభలో బయలుదేరెను. శ్రోతులంత హాస్యారుల చెవులు కొ
రికికొనిరి. పాలికులకు చక్కని పాండిత్యముతోఁగూడిన యు
పన్యాసములు తలకెక్కునా? పక్షులను నిర్మూలన మొనర్ప
వలెనను తీర్మానము మోదింపఁబడెను. తలకొక దూక బహు
మానముగూడ నిర్ణయింపఁబడెను. యథాస్తుకులతో, ధన్యవాద
ములతో సభ ముగిసెను.

దూరముగా నిలిచి, కొన్ని నోరులేని జీవరాసులీసభా
కార్యక్రమమును గమనించుచు వాదమున పాల్గొనుటకుగాని, స
మ్మతుల నిచ్చుటకుగాని, తమకు హక్కు లేకపోవుటను దలఁ
చి విచారించుచుండెను. పండితులు చేసిన యుపన్యాసము
న కాయనయెడల సమకృతజ్ఞతను దెలుపుచునవి స్తోత్రకిరీటమా
యన శిరస్సు నలంకరింపఁజేసెను. ఈ స్తోత్రముల వలన పండి
తుఁడు సభలో తనమాట సోటువడినను, నిజమైన జయము
తనదే యని సంతసించెను.

అపాండవేయమగుగాక యని యస్త్రమును బ్రయో
గించిన యశ్వత్థామవలె, గ్రామాధికారి పక్షి నిర్మూలనము
న కాజ్ఞ నొసంగెను. తత్ఫలముగా తోటలలోను, పొలముల
లోను, అడవులలోను భయంకరముగా పక్షిప్రాణ నిర్మూలన
కార్య మారంభమాయెను. అస్త్రములను బ్రయోగించువారు
శస్త్రముల నుపయోగించువారు, నుచ్చుల నొగ్గువారునై బ

ఘుఘూనరూశల నంద నూరి వారందరును పక్షుల ప్రాణముల
గొనుచుండిరి. పెద్దపక్షులు ప్రాణము గోల్పోయి క్రిందబడు
నవి గొన్ని, గాయమునొంది మనుజుల కంటఁబడక ప్రాకిపోవు
నవి గొన్నియై యుండె. ఱెక్కలురాని పిల్లలు మేతకై తల్లు
లీవంక వచ్చు నావంక వచ్చునని గూటిలోనుండి తొంగిచూచు
చు, నెగసిపోవుటకు శక్తిగానక యాఁకలిచే మ్రగ్గుచుండె.
అనతికాలములోనే యా గ్రామము శకుంతరహిత గ్రామ
మయ్యె.

అంత వసంతమంతరించ గ్రీష్మము గడు భీష్మమై
దోఁచె. నదీకూప తటాకంబుల నీరంబులింకె. పాంథజనులు
మొగముల నిప్పులు జెరిగినట్లు గాడ్పులు వీవ, పిపాసా పీడితు
లై పుణ్యజనులచేఁ జల్లని నీరముల నొసంగుటకు వేయఁబడిన
చలివందిళ్ళకై పారుచుండిరి. పచ్చికబయళ్లన్నియు నెండి యె
డారులవలె నుండెను. ప్రజలు కొందఱు పెరళ్లనే శయన మం
దిరములక్రింద మార్చి చేతిలోని వీవనకు శాంతి యొసంగక,
నిద్రలేక భగవన్నామస్మరణం బొనర్చుచుండిరి. చోరులు
నదియే తరుణమని యిండ్లలో బ్రవేశించియు, సొమ్మసిలి ని
ద్రించువారి యొడళ్లం దడవియు తమ వ్యాపారమవారితంబుగ
జరపుచుండిరి. అంత వర్షకాల మాసన్నమగుడు పక్షులన్నియు
నదివఱకే పరమపదంబున కేగుటచే, క్రిమికీటకాదులు పిక్క
టిల్లె. శత్రుచయము లేనందున పొలములు, తోటలు, దా

యేలుగుబాములు మొదలగు క్రిమిసముదాయముచే నొక్క యాకుగాని రవంత నీడగాని లేకుండఁ జేయఁబడి గ్రామము పొలిమేరవఱకు, నిష్పచ్ఛరమైన యెడారిగ మారెను. మోడు వడినచెట్లనుండి తీగలవలె గొంగళీ మొదలగునవి వ్రేలాడుచు వానిక్రింద నడచు జనముల నెత్తిని బడుచుండెను. వారును కెవ్వున కేకవైచి వానిని విదల్చివైచుచుండిరి. రచ్చచావడిలో నెల్లపొద్దుల నీకీటకముల దండగములే చర్చింపఁ బడుచుండెను. కురియుచున్న వర్షమును మాన్పలేనప్పుడు దానిని గురియనిచ్చుటే గడుసుదనమన్నట్లు రైతులు పక్షివినాశమును మాన్ప నశక్తులై, తేలుకుట్టిన దొంగవలెఁ గొంతకాల మూరకుండిరి. చచ్చిన పక్షులు పునర్జీవితములు కాఁజాలవని దెలిసియు బడిపిల్ల లుక్తలేఖనమును గాని, లెక్కలను జేయునప్పుడు గాని తప్పువ్రాసి, చిట్టచివఱకు తెలిసికొని తడిగుడ్డతో పలకను తుడిచి వేయునట్లు, పక్షుల నిర్మూలనమునకు గా నొనర్చిన శాసనమును వారు వెంటనే రద్దుపరచిరి.

ఆసంవత్సర మాకురాలు కాలము వచ్చునప్పటికి కాలమాసన్నమైనవారు మృత్యువు వాతనిస్సి బడుదురని సూచించునట్లు పండుటాకులు నేలను వ్రాలుట కవకాశము లేకపోయెను. కాలానుగుణ్యముగా వీచు యీదరగాలులు తమ బంధుగులగు వాయుసంతానము లంతరించుటకు వగచుచున్నవో యనునట్లు హోరున వీవదొడఁగె. మాటలు వచ్చుట కవ

కాశములేని మూగజంతువున కకస్మాత్తుగా మాటలు వచ్చిన నెంత యాశ్చర్యకరమో, యంతకంటెను వింతమార్పు, తిరిగి వసంతకాలమాసన్న మగుసరికి సువర్ణపురమున జరగెను.

పచ్చనిచెట్ల చేతను, కొమ్మలచేత నలంకరింపఁ బడిన మోటబండి యొకటి వీధులవెంట యూరేగుచుండెను. దానిలో ననేకమైన వెదురు పంజరములు వ్రేలాడుచుండెను. పంజరము లనిండ మృదువైన గీతములచే దిక్కులు మారుమ్రోయించు చున్న పక్షులు కిలకిల లాడుచుండెను. ఇవి యన్నియు గ్రామాధికారుల యాజ్ఞప్రకారమూ చుట్టుపట్లనుండు గ్రామముల లోనుండి ప్రియత్నపూర్వకముగా సంపాదింపఁ బడినవే. వాని నన్నిటిని పంజరములనుండి వదలివేసిన వెంటనే, తోటలలోను దొడ్లలోను, చెట్లపైన, నిండ్లచూరులలోను, వానివాని కను కూలమైన స్థలముల నరసి, యా పక్షులు నివాస మేర్పరచు కొని తమ గానామృతముచే గ్రామవాసుల యుల్లముల నల రించెను.

వ్యవసాయమునకు వేరుపురుగులైన కీటకములీ పక్షుల కాహారమగుటచే పొలములు, తోటలు, పచ్చని పైరులతోను మనోజ్ఞమైన ఫలపుష్పములతోడ నలరారి, యా సువర్ణపుర మును సార్థకముఁ జేసెను.

సప్తమోర్ధిక—గంటగోపురము.



"క౦. భోగా నుభవంబు తపో
యోగము కాలంబు చనుటయును ఘనతృష్ణో
ద్యోగ విరామములే దహ
హా! గురుతవహించి తృష్ణ యాలజడి దెచ్చెన్."

భర్తృహరి

కృష్ణామండలమున, మచిలీపట్టణమునకు రెండున్నర యోజనముల దూరములోఁ గృష్ణవేణీతటమున శ్రీకాకుళమను పురాతన నగరము గలదు. అయ్యది త్రిలింగ దేశాధీశుండగు నాంధ్రవిష్ణునకు రాజధానిగా నుండెను. అతఁ డాంధ్రరాజ్యమును స్థాపించి దానిని విజృంభింపఁజేసి ప్రసిద్ధికెక్కెను. ఆపట్టణ మిప్పుడు నదీ గర్భమునఁ బడినను వానిని మఱువక ప్రజలాయనను దైవముగా భావించి, దేవాలయమును గట్టించి, శ్రీకాలాంధ్రదేవుని నందు ప్రతిష్ఠించి పూజించుచున్నారు. ఆంధ్రవిష్ణుఁడు ప్రజలయం దత్యంతానురాగముగలవాఁడై, మతధర్మ, సాంఘిక విషయములను విచారించుటకుఁ బ్రజాసంఘముల నేర్పఱచియుండెను. న్యాయముదీర్పఁ దగిన ప్రాడ్వివాకుల నియమించుటయేకాక, న్యాయస్థానముల కేగ నశక్తు

లగు వారికి సద్యోఫలితముగా న్యాయముదొఱకు కొఱకు రా
జు, విపణివీథులమధ్య నొక చతుష్పథమున గోపురము నొక
దానినిఁ గట్టించి, యందు బ్రహ్మాండమైన కంచుగంట నొక
దానిని వ్రేలాడ దీయించెను. దానికొక జనపనారత్రాడు గ
ట్టఁబడి యుండెను. దాని నేమాత్రము లాగినను, గంటపెద్ద
మ్రోతమోగుచుండెను. న్యాయాపేక్షితులా గంట లాగిన
వెంటనే కాలవ్యవస్థలతోఁ బనిలేక ప్రాడ్వివాకుని వలనఁ దగు
తీర్పుల నొందుచుండిరి. "పిన్నలనక పెద్దలనక, జాతితో నిమి
త్తము లేక, యార్తిబడిన నెవ్వారుగాని దాని లాగిన న్యాయ
మునొంద" గలరన్న స్వామియాజ్ఞ యెల్లరకుఁ దెలియ నగర
మునఁ దత్పరిసరములఁ జాటువ చేయఁబడెను.

శ్రీకాకుల ప్రజ లాయాంధ్రవిష్ణుపాలనమున నెట్టి సౌ
ఖ్యముల ననుభవించుచుండిరో, యెట్టి న్యాయము నొందుచుం
డిరో, వర్ణించుటకలవియుఁ గాదు మన పనియుఁగాదు. ఆగంట
కుఁ గట్టినత్రాడు తఱచుగా నుపయోగింపఁబడుచుండుటచేఁ జే
తులలో నలిగి ప్రకృతిలోని యన్ని పదార్థముల వలెనే యది
యుఁ గాలక్రమమున శిథిలమయ్యెను. తుదకా కొనభాగము
సన్నని దారములక్రింద విడి తెగి పొట్టిదయ్యెను. జనుల క
యాచితముగ నుపకారము సేయునట్టి యుదారస్వభావముగల
పారమార్థికుఁ డొకఁడది గని పెట్టి కృష్ణానదియందలి లంకలలోఁ
బెరిగిన యరటిచెట్ల తడపలతోఁ దాటి నొకదాని నల్లి యాగం

టరయొక్క తాత్రిటికొనకు ముడివైచెను.

ఉగ్రసేనుఁడను క్షత్రియుఁడొకఁడు శరీర వ్యాయామము నందభిలాష గలిగి యీ పట్టణంబున సాముగరిడీలలో ప్రసిద్ధి గాంచియుండెను. ఆతని ధైర్యస్థైర్యములకు మెచ్చి యాయన కు చక్రవర్తి సైన్యమున నొక గొప్పయుద్యోగము నిచ్చియుం డెను. ఆకాలమునం దాతఁడు వేఁట యందాసక్తి మెండుగాఁగ లిగియుండి పలువిధములగు జాగిలములను, డేగలను, వాయు వే గముగల యశ్వములను పెక్కింటిని సంపాదించెను. వయ సుమళ్లినతోడనే యాతఁ డుపకార వేతనమునుగొని కొలువు చాలించి వడ్డీవ్యాపారమును సేయ నారంభించెను. ఈ వ్యా పారమునకు సహజలక్షణమైన కాపేయ మితనికి మెండయ్యె. దానంజేసి మృగయాసక్తియు వెనుకఁబట్టె. అందువలన వారు వంబులను, డేగలను, గుక్కలను విక్రయించి యాధనముగూడ వడ్డికివేసెను. అసలుకంటె వడ్డి ముద్దగుటచే నుగ్రసేనునకు గృపణత్వము వయస్సుతో ముదిరెను. నవుకరులనుగూడ త గ్గించివైచి యతి క్లుప్తముగా గృహకార్యములను నడపుచుండె ను. కోటకుఁ బోయి మాసారంభమున నుపకార వేతనమునం దుట కాతఁడొకముసలి తట్టునుమాత్రి ముంచుకొనెను. రాఁబ డితగ్గి ఖర్చు హెచ్చగు చున్నదనియు, గడ్డిగాదముల ధర లతిశ యించినవనియు, మాసమున కొకసారిగాని యవసరములేని వారువమును వృథాగా పోషించుట తనకుఁ దలమునుక యగు

చున్నదనియుఁ దలపోసి యాలుబ్ధుఁడు దానిని వీథులలోఁ ది రిగి పొట్టపోసికొన వదలివైచెను. ప్రతిమాస ప్రథమ దివస మున మాత్రము దానిని వెదకి తెచ్చి కోటకుఁబోవు కార్య మునకు నుపయోగించుచుండెను. డొంకలలోను, పొదలలోను దూఱినప్పుడు ముండ్లచే శరీరము రక్తమయమై మనుష్యులచేఁ గొట్టఁబడి, కుక్కలచేఁ గఱువఁబడి, ఎండ కెండి, వానకుఁ దడిసి కడుపునిండ మేతలేక యాకంభాణము కాలక్రమమున కంకాళ మయ్యె.

రోహిణికార్తె ప్రవేశించి యాచెవి గాడ్పులా జెవికిఁ గొట్టుచుండెను. జనులు గదులను గడిగి వట్టివేళ్ళ చాపలు గు మ్మములకుఁ గిటికీలకు వ్రేలాడఁగట్టి వ్యంజనములను వీడక, వట్టినేలల శయనించి యరగన్ను మోడ్చి మధ్యాహ్నముల గడుపుచుండిరి. అట్టిపట్టుల నగర మర్ధరాత్రియందువోలె ని శ్శబ్దముగా నుండెను.

ఆకార్తె రెండవపాదము ప్రవేశించిన దినమున పగలు రెండుజాములవేళ నుగ్రసేనుని హయ మిటునటు తిరుగుచు గంటగోపురమునఁ బ్రవేశించి యాగంట త్రాటికిఁగట్టిన యర టిచొప్పను నమల నారంభించెను. తోడనే యాగంట కంగు కంగున మ్రోయసాగెను. ఆఘంటారవము సుషుప్త్యావస్థలో నున్న పట్టణమునంతను దుల్లిపడునట్లు చేసెను. అందరితోఁ బాటు గూర్కు చెందియున్న ప్రాడ్వివాకుఁడును దద్దరిలి శ

య్యనుండి లేచి, నిందారోపణ వాక్యములఁబోలు ఘంటారవ
మును విని వేవేగఁ దన యుద్యోగపు టుడుపులను దాల్చి మ
నస్సులో ననిష్టముగానున్నను, విధ్యుక్తమును నెఱవేర్పక తప్ప
క పరుగు పరుగున రొజుచు నాగంట గోపురమును జేరెను.
"అన్యాయము జరిగినది. అన్యాయము జరిగినది" యనునట్లు
గంట గణగణ మ్రోగుచుండెను. కాని ఫిర్యాదీ యెవఁడును
వచ్చుట కానరాదయ్యె. బుభుక్షాపీడితురాలగు నొక్క బక్క
గుఱ్ఱము మాత్రము మాతురతతో నాయురటి తాఁటిని లాగి తిను
చుండెను. అది జూచి న్యాయాధికారి విస్మయమంది జాలి
గొని యిట్లు కేకవైచెను. "అయ్యో! రామ! ఇయ్యది యుగ్ర
సేనుని స్వారి గుఱ్ఱము. తనకుజరిగిన యన్యాయమును మిక్కిలి
కరుణముగాఁ దెలుపుచున్నది. నోరులేని జంతువైనను మాట
లనేర్చిన మనుజులకంటెఁ జక్కగాఁ దనయార్తిని ప్రభునకు
నివేదించుచున్నది."

ఇంతలో నానినాదమునకుఁ గారణమారయుఁగోరి పథముల
నుండి సందులనుండి, గొందులనుండి మూకలుగా వేసవికాలపు
మేఘములవలె జనులు దట్టముగా నచటమూగిరి. ఒక్క నిమే
షములో మూడుకాకులకథవలెఁ గొన్నియుత్ప్రేక్షలతోను, న
లంకారములతోను నీసమాచారము నగరమంతటను వ్యాప్తి
నొందెను.

ఊరివారిలో నుగ్రసేనుని నిందింపనివారును, నాతురం

గమున జూపి యుగ్రసేనని యుచ్ఛైశ్రవమ”ని వానిని హాస్యాము నర్పనివారును, నాజంతువున జూచి జాలిజెందనివారును నొక్కరైనను గానరారైరి.

ఉగ్రసేనునకు వెంటనే యాహ్వానపత్రిక యంపఁబడెను. ఆయన రావేగమే “నీనిర్దోషిత్వమును నిరూపింప నేమిజెప్పెద” వని ప్రాడ్వివాకుఁడడిగెను. ఆలుబ్ధుఁడు తనదోషము నొప్పుకొను టగాని నిర్దోషిత్వము నిర్ధారణచేసికొనుటగాని, రాయునర్పక, బెల్లముకొట్టినరాయివలెఁ గొంతవడి మౌనముదాల్చెను. అది యంతయుఁ బరిహాసమునకైన ప్రహసనముగాఁదలఁచి కొంతసే పటి కుగ్రసేనుఁడు ప్రాడ్వివాకుని, తదితరులను జాలకనచేయు చుఁ దన సొత్తును తనయిష్టమువచ్చినట్లు చేసికొనుటకుఁ దనకు హక్కుగలదని కోపముతో గొణుగుకొనెను. అందుపై న్యాయాధికారి కొడలురవులవాని నధిక్షేపించుచు రాజాజ్ఞను చదివి వినిపించి, యిట్లనియె “గర్వాంధుఁడు దలఁబిఱుసుదనముచే క్రిందుమీఁదుగానక తుళ్లిపడును. గర్వకారణము గతించిన నాతఁడు బికారియగును. వీరపురుషోచితమైన కార్యప్రసవములు కీర్తిపరిమళముల వెదజల్లును గాని, నిరర్థకాడంబరాడంబర ములుతావులనీనఁగల్గునే? ఇట్టి నీతులు నీపాపపుఁజెవి సెప్పుడు ను జొఱలేదుకాఁబోలు. విశ్వాసహీనుఁడవై నోరులేని పశువు కడుపుమాడ్చుటవల్ల నీకెట్టి గౌరవము గల్గును! ఎట్టి గొప్పదన ము ఎట్టికీర్తి చేకూరునని తలంచితివో? ఊరకదంభములఁగొట్టు

ధనికులకంటె సేవయే పరమావధిగా నడచుకొని దర్పములఁ గొట్టకయుండు పేదయే యెక్కువ గౌరవనీయుఁడు. కాఁబట్టి నాయీతీర్పును శ్రద్ధతో గమనింపుము. నీ యౌవనమున నీ తురంగము నీకై శ్రమపడినందున, దాని వృద్ధాప్యమున దానికిఁ దగిన నిలయము నమర్చి యాహార మొసంగి రక్షించుట నీ కర్తవ్యము.”

ఈ తీర్పు చెవుల సోకినంతనే, యుగ్రసేనుఁడు సిగ్గువడి తలవంచుకొని యింటికిఁ బోయెను. తొలుతనుండి వ్యవహారమును గనుచుండిన ప్రజలు వాని క్రూరకార్యములకు రోసి, యాప్రసిద్ధిఁ జెందిన తత్తడి నుత్సవముతో నూరేగింపుచు నుగ్రసేనుని గృహమునకుఁ గొంపోయి దానికి వాని యశ్వశాలయందు స్థిరవసతి నొసంగిరి. ఈవార్తయు నానోట నానోట రాజుగారి చెవిఁ బ్రాకి, హయ మొనర్చిన కార్యమునకు ప్రభు వుల్లాసమును జెంది, తన గోపురపుగంట, మనుజులకే గాక, చట్టము బేర్కొనని మూగజంతువులకుఁగూడ క్షేమకరమగుటకు నమితానంద మొందెను. మఱియు చక్రవర్తి యుగ్రసేనుని యెడఁ గుపితుఁడై, వాని యుపకార వేతనమును దీసివేయుటయేగాక, యానాఁడు మొదలు కోటగుమ్మము త్రొక్కవలదని యాజ్ఞాపించెను.

అష్టమోర్తిక—పాదూకృత్తు.



"........సర్వంజ్ఞాన ప్లవేనైవ వృజనంసంతరిష్యసి"

తూర్పు కనుమలలో నొక భాగమగు మహేంద్రగిరి పరిసర పర్వతముల మధ్యనొక పట్టణమొక చర్మకారి దంపతుల కాపురము. అదియొకపురాతన నగరము, కాని యదియొక లోయలోనుండుటవలన బాహ్య ప్రపంచముతో విశేష సంబంధములేకుండెను. వీథులంత విశాలముగనుండక యింటిమీద నిల్లు గలిగియుండుట కా పట్టణమున కిరుప్రక్కల రెండు సెలయేళ్లు ప్రవహించుటయే. అందలి జలపాతములు, జలయంత్రముల నడుపుట కుపయోగపడుచుండెను. లోయలో తోట నానావిధ వృక్షజాతులతో నుద్యానవనమువలె విరాజిల్లుచుండెను. అనతి దూరమునఁ గళింగదేశాధీశ్వరుఁడు గట్టిన కోట బురుజులెత్తుగాఁ గాననగుచుండెను. పట్టణము నంటియున్న కొండపై నాలయములో కుమారస్వామి ప్రతిష్ఠింపఁ బడెను. కొండలన్నియు చిట్టడవులతో నిండియుండెను. ఆ యడవులలో విశాఖములు విశేషముగాఁ గాయుచు నెండకాలములో పాదు లెండి యిండ్లపైన, చెట్లపైన, నెండిన యాకులుగల తీగలు మంచపు జాలరులవలె నొప్పుచుండెను. ఈకారణముననో

లేక కొండపైనుండు స్వామిపేరనో యీ పట్టణము విశాఖపురి యని పిలువఁబడి యుండెను.

ఆ పట్టణ మడవి ప్రదేశమునకు సమీపమగుటచేఁ జర్మములు విరివిగాను చవుకగాను దొఱకుచుండెను. అందువలన పాదూకృత్తులు విశేషముగా నందు కాపురముండిరి. వారిలో రాముఁడను పాదూకృత్తు తన వృత్తిని బహులాఘవముతోఁ జేయుచుండెడివాఁడు. విద్యలోఁ గొంత పరిశ్రమ చేసినవాఁడగుటచే వాదప్రతివాదముల కలవాటుపడి నిర్మగమాటముగాఁ దన యభిప్రాయములను విశదీకరించుచుండెను. హంసవింశతికథలు, మదనకామరాజుచరిత్రలు, చదువుటయందభిలాష మెండు. వేమన, సుమతీ శతకములను తన వృత్తిని జేయునప్పుడును దగ్గర తెఱచియుంచెడివాఁడు. నవద్వీపమునను వారణాసియందును జదివిన పండితుల కలవడు జ్ఞానముకంటె నెక్కువ విజ్ఞానమీ పుస్తకముల వలన నలవడునని వాని నమ్మకము. వాఁడు యుక్తాయుక్త పరిజ్ఞానమును, దూరదృష్టి గలవాఁడై, మితవ్యయముఁ జేయుచు నిహలోకయాత్ర నేర్పుతో జరపుకొనుచుఁ బరము భగవంతునికే వదలివేసెను. తన సౌఖ్య జీవితమునకుఁ జిహ్నముగా నాతఁడు చర్మణ్యములఁ జేయునప్పుడు సదా "అందగాడు బంగరుమామ" యనియు, "ఓహో గోపిశెట్టి దాచపల్లి లోదహాన మైతివా" యనియో లేక మొడిసెల పాటయో పాడుచు చర్మభేదికతోఁ

దాళమునకు సరిపోవునట్లు పాడుచుండెను.

మంచి యిల్లాలైనవాని భార్య లక్ష్మి, ఇహాముదుఃఖ భూయిష్టమనియుఁ బూర్వజన్మకృత దుష్కృతముచే నీనీచజన్మ గలిగిన దనియు, నీ జన్మలో సుకృతములఁ జేసి పరము సాధింపవలయుననియుఁ దలంచి సుశీల కాఁబట్టి యాపె దైవభీతి గలిగి రామదాసు చరిత్రలో కీర్తనలు పాడుకొనుచు రామ మందిర ద్వారమున కిఱుప్రక్కలఁ జిత్రింపఁబడిన గరుడ, హనుమంత, నారద తుంబురుల కథలను వినుచు భజన జరుగు నప్పుడు గుడికిఁ బోవుచుఁ బుణ్యశీలయై తామరాకుమీఁది నీటి బిందువువలె నిర్మమతతో సంసారము నంటియుంటనట్లుండెను.

ఒకనాటి మధ్యాహ్నము నిర్విచారవుపురుషుఁడైన యా పాదూకృత్తు తన యరుగుమీఁదఁ గూర్చుని, చర్మములను రంపెతోఁ గోయుచు, చెప్పులను దిమ్మపై నాని తన యాపుసూదితోఁ గ్రొవ్వుఁబూచిన దారమును కుట్టుచుఁ తాళమునకు సరిపోవునట్లు పాడుచుండెను.

అట్టియెడ నూరేగింపు టుత్సవమొకటి యావీధిని బోవుచుండెను. ఎన్నఁడు నావీక్షకిరాని యాయుత్సవ మేమైయుండునా యని యాపాదూకృత్తు భార్య మిక్కిలి కుతూహలముతో జాలకములోనుండి తొంగి జూచుచుండెను. ఒంటెపైన డంకా నౌబత్తులును, దాని వెనుకఁ జక్కగా నలంకరింపఁ బడిన యేనుఁగయును, నా వెనుక నృత్యము సేయుచున్న పంచ

కల్యాణి గుఱ్ఱములు, శాస్త్రోక్తముగా వాయించుచున్న డోలు జోడు సొనాయిలులును, నా వెనుక బంగారపుటడ్డల పల్లకిలో బ్రహ్మతేజముట్టిపడ నవనయస్కుఁడగు సన్యాసి యొకఁడు గను పండువొనర్చె. స్వామిప్రక్కను పల్లకిలో దండము, కమండలము, వెండిపూవుల పావకలు నుండెను. బ్రాహ్మణులు కొందఱు పల్లకి మోయుచుఁ దక్కిన విప్రబృందముతోఁ బాటు వేద పనసల నుద్ఘోషించుచుండిరి. పల్లకియొద్ద జోడు దివిటీలు వెలుంగుచుండెను. శృంగినాదములు మ్రోగుచుండె. ఛత్రములకుఁ జామరములకు, జయఘంటలకును గొదువలేదు. వెండి కఱ్ఱలఁ బట్టుకొని వందిమాగధులు "జగద్గురు శ్రీశంకరాచార్యస్వామి నేనమః" యని మధ్య కేకలు వేయుచుండిరి. అది శంకరులచే స్థాపించిన పీఠములలో మేటియగు ప్రస్తుతము మైసూరుసంస్థాన మందలి శృంగేరీ పీఠస్వామి శ్రీ జగద్గురు సచ్చిదానందస్వామివారు శిష్యుల శ్రేయముగోరి సంచారమునకు బయలుదేరదీసినది. "శ్రీవారు నాలుగైదు పుష్కరములకుగాని యొకమాఱు సంచారమునకు బయలు వెడలరు. పామరజనులుతరించుటకైనయట్టి సమయము దుర్లభము. ముక్తిసాధనము. మీగృహ ద్వారములవద్దకు వచ్చినది మించినఁ దిరిగి రాదు. కావున, స్వామిని దర్శించి, పాదపూజలు సమర్పించి ధన్యులరగుడ"ని గూడనున్న శిష్యబృందము జనమును హెచ్చరించుచుండెను.

ఇదియంతయుఁ జిఱునగవుతోఁ గనుచున్న రాముఁడు గొప్పపరిజ్ఞాతవోలెఁ దలయూపి, సాష్టాంగ పడుచున్న పేర్రియ్యసినిఁ జూచి "ఇట్టి స్వాము లనేకులఁ జూచితి. నీ వీ వేసములను జూచి మోసపోయి డబ్బుమాత్రము సమర్పింపకుము పాద పూజలొసంగిన ముక్తిచేకూరునా?" యని పరిహాసముగాఁబలికెను. లక్ష్మి వాని వాక్యములను సరకుగొనక యపరాధము మన్నింపుమని మనస్సులో స్వామిని ధ్యానించి, చెంపలు వైచుకొని లోని కేగెను.

మఱునాఁడు రాముఁడు తన స్వంత వ్యవహారముపైని, గ్రామాంతరమునకుఁ బోయెను. శ్రీజగద్గురు శంకరాచార్య స్వామివారి పారుబత్తేకాఁడు పట్టణములో నింటింటికిఁ బోయి స్వామి భిక్షకై పాదపూజలఁ గొనుచుండెను. వీధిమధ్య నొక యింటితిన్నెపైని వెండితోను, దంతముతోను,నగిషీ చెక్కఁబడిన యొక మంచిగంధపు చందుగపెట్టెను బెట్టుకొని యుద్యోగి గూర్చుండెను. వెండిబిళ్ల బంట్రోతొకఁ డింటింటికిఁ బోయి గృహస్థులఁ బిలచుచుండెను. జనులు దట్టముగా మూగి "టంగ్! టంగ్" చప్పుళ్లతో నా మంజూషములో నాణెముల వేయుచుండిరి. పాదపూజ లొసంగిన వారికి శ్రీ స్వామివారి స్వహస్తముద్రలతోను, బీజాక్షరయుక్త ప్రణవముతోను గూడిన శ్రీముఖముల నుద్యోగి యొసంగుచుండెను.

స్వయముగా భిక్ష నొసంగి వ్యయము భరింపలేని వా

రలలోఁ గొందఱు వరహాల నిచ్చువారు, మాడల నిచ్చువారు నైయుండిరి. నిఱుపేదలైనను నింటికొక రూకను తక్కువలేక పాదపూజ నొనంగుచుండిరి. లక్ష్మమ్మ యిదియంతయు దూరమునుండి చూచి, తనకుఁ దపుణోపాయము దొఱకినదని సంతోషించి యొక్క సూప్యమును భటుని వలన నుద్యోగికంపఁ జేసెను. వెంటనే యాయుద్యోగి యాపుణ్యస్త్రీపేరు రశీదుపైన వ్రాసి శ్రీముఖము నామెకంద జేయించెను. దాని నామె దన రవికెలో దాఁచుకొనెను. తనను దఱుముచున్న సాళ్వమును సజ్జనుఁ డొకఁడు పోఁదోలిన, ప్రాణభీతి వాసిన పారావతము తివ్వన గూటికెగసి పోవునట్లామె, తృప్తి, శాంతి, సంతోషము మనమున ముప్పిరిగొన గృహోన్ముఖయయ్యెను.

శ్రీవారు పట్టణము విడిచి చనిరి. వేసవియుం జనెను. వానకాలము, దానివెనుక శీతకాలము, నాపై వసంతకాలమ్ము వరుసగాఁ గాలములు మార్పుఁజెందుచుండెను. కాని మానవ జీవితములలో మార్పులేక, తినుచు, నిదురించుచు, లేచుచుఁ గర్మఫలముగాఁ గష్టసుఖముల ననుభవించుచూ జీవులు సంసార సముద్రములలోఁ బడి దరిగానక కొట్టుకొనుచునే యుండిరి మన పాదూకృద్దంపతులు గూడ నిట్లే కాలము గడుపుచుండిరి. ఆయిల్లాలు దన కష్టజీవము నెట్లో గడపుచు, సదా దైవప్రార్థనలచే చిత్తవిశ్రాంతిఁ జెందుచుండెను. కాని స్వామి శ్రీముఖమందిన నాటనుండి తన కొక యమూల్యమైన ధనము లభించి

వదని నమ్మి యనిర్వాచనీయమైన యానందమున నోలలాడు చుండెను. అధన మెద్ది? ఆయానందమునకుఁ గారణమేమి? శ్రీముఖము తనకు స్వర్గము స్థిరము చేయుటయే!

ఈభూమిఁ బుట్టుట గిట్టుట కొఱకే కదా! వసంత మంతమొందక ముందే యా లక్ష్మి పరమపదమున కరిగెను. రాముఁడు తన లక్ష్మి యాలక్ష్మితోనే పోయెనని నమ్మి, యామెకు దహన సంస్కారము నర్పెను. ఆమె యాత్మ పరమాత్మ సన్నిధానమును జేరెను.

ఆమె చనిపోయిన పిమ్మట నామె మందసమును భర్త వెదకి చూడ, విలువ తక్కువదైనను నామెకుఁ బ్రియమైన వస్తువులు గొన్ని దానియందుఁ గనుపడెను. తల్లి యామె కిచ్చిన కుత్తికంటులోని పగడము, నామె మధుపర్కము వివాహమువేళ పెనిమిటి యొసంగిన చిన్న చేమంతిపువ్వు మొదలగు వస్తువులతోఁ బాటు శ్రీశంకరాచార్యస్వామి యొసంగిన శ్రీముఖముకూడ నందుఁ గానవచ్చె. వానిం జూచి పెనిమిటి కంటతడిఁ బెట్టి యామె యమాయకత్వమునకు జాలిఁజెంది యూరకొనెను.

ఇట్లు కొంత మాసములు గడచెను. పెద్దదినము మాటమైనను రాముఁడు వలపెట్టలేదు. రాముని నిర్లక్ష్యభావమును గని వాని కులగురువైన జంగము శివయ్య తనకు వచ్చు లాభము చెడినందులకు వగచి దానికిఁ దగిన ప్రాయశ్చిత్తము

వానికిఁ జేయింపఁ దలఁచి, వాని కులపెద్దల కడకేగి, రాముఁడు కడు లుబ్ధుఁ డనియు, నంసుచే భార్యకు దినమైనను జేయక యూరకుండెననియు, నంమలకు వానిచే కులతప్పు బెట్టించవలెననియుఁ జెప్పి వానిని శిక్షించుటకు వారల ప్రోత్సాహపరచెను. రాముఁడు కొంత ద్రవ్యమును నిలవచేసి యుంకుటచే నీర్ష్యాపరులైన సభాపతులు వానిచేఁ గొంత వ్యయము చేయింపఁ దలఁచి వానిని సభకుఁ బిలిపించిరి. సభాపతి ప్రశ్నలు వేసి వాని యొద్దనుండి యుత్తరములను బడయుచుండెను. రాముఁడు ప్రమాణములు మీాద నిట్లు జెప్పెను. "నాభార్య చనిపోయిన మాట నిజమేన ఆమె యాత్మశాంతికై పెద్దదినము జేయనిమాటయు నిజమే. పెద్దదినము పోయిన జీవునకు శాంతి యొసంగుకొఱకే కదా? ఆజీవునకు స్వర్గమావలకే చేకూరిన దినము జరపుట యనవసరమే గదా? నా గృహలక్ష్మికి మోక్షము కరతలామలకమైయుంట నీశ్రీముఖము వలన స్పష్టపడును." అని తన జేబులోని కాగితమును సభాపతుల కందఁజేసెను. వారును వీని మాటల కచ్చెరువంది, కాగితమును జూడ దానియందు బీజాక్షరయుక్త ప్రణవము, శ్రీజగద్గురుల హస్తలిఖిత ముద్రలును గాన్పించినవి.

సభాపతి కాగితములోని సంగతులు బోధపడలేదు, కాని గాంభీర్యముగా దెలిసిన వానివలె "యతిపూజ గావించిన వారలకు స్వర్గమరచేతిలోని" దనియు నట్టి సుకృతాత్ముకరా

లగు లక్ష్మికి కట్టి పాపించిక కర్మలతో నిమిత్తము లే” దని యు, “రాముఁడు నిర్దోషియనియు తీర్పుచేసెను. కులగురువు సేయునదిలేక యూరకుండెను.

కర్మల చేయవలయుననియు, విప్రుల భోజనపదార్థములను పాత్రల నియ్యవలెననియు, మున్నగునవి నిర్ణయించుట గురువులు శిష్యుల యొద్దనుండి విత్తమార్జించుటకై చేసిన పన్నుగడయని నమ్మిన రాముఁడు బుద్ధిపూర్వకముగానే పెద్ద దినమును మానినను, నా శ్రీముఖము వానిని కులశిక్షనుండి తొలఁగించి కాపాడెను.



[illegible]

పుట.	పంక్తి	తప్పు.	ఒప్పు.
12	2	మనోక్షేత్రము	[illegible]
23	13	కాదించి	[illegible]
25	1	సౌఖ్యంబుధి	సౌఖ్యాంబుధి
[illegible]	5	రాజౌన్నత్యము	[illegible]
27	17	శేరదీయుట్లనెం	శేరదీయుట[illegible]
31	7	యిన్నపాస	[illegible]
14	5	వెదజల్లి	వెదచల్లి
34	19	కోటలోనిది	కోటలోనివి
36	5	వంధ్యమే	వంద్యమే
44	8	హాడ్ పార్కు	హైడ్ పార్కు
[illegible]	10	నబ్బురయాత్ర	నబ్బురయామాత్ర
47	8	మంతయు	మంతము
48	9	దంపతుల	దంపతులు
52	9	యుప్పగెల	యుప్పరిగెల
55	21	యాయునకోన	యాయునకో[illegible]
62	21	తోటలుదో	తోటలుదో[illegible]
68	11	వ్యంజనము	వ్యజనము
69	8	తప్పక	తప్పదవి
70	17	రాదుంబర	కాదు[illegible]
79	4	విపత్తుల	విపు[illegible]
	7	నమ్మిన	నమి

13784